# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 541 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :గురువారం 03 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


# బీసీ రిజర్వేషన్ పై ధర్మయుద్ధమే

ప్రజా గొంతుక డెస్క్ రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే కుల గణన చేపట్టామని.. బీసీలకు రిజర్వేషన్ల పెంపు తీర్మానం చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలన్నా..స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కొనసాగాలన్నా జన గణనలో కుల గణన జరగాలని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే ప్రధాని మోదీకి ఎంటీ సమస్య అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఢిల్లీలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ పోరు గర్జన మహా ధర్నాలో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు.'ఎప్పుడు అధికారంలోకి వచ్చినా జన గణనలో కుల గణన చేపడతామని కాంగ్రెస్ పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుంది. జన గణనలో కుల గణన చేర్చి దాని ఆధారంగా విద్యా, ఉద్యోగ, ఉపాధిలో మాత్రమే కాకుండా రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ ప్రకటించారు. రాహుల్ గాంధీ మాటను నిలబెట్టాల్సిన బాధత్య ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉంది. నాది ఏ సామాజికవర్గమైనా%ొ% రాహుల్ గాంధీ మాట నిలబెట్టేందుకు ప్రయత్నించాను. మేం అధికారం చేపట్టిన వంద రోజులు తిరగకముందే బలహీనవర్గాల లెక్కలు తేల్చేందుకు శాసనసభలో తీర్మానం చేశాం. మా పాలన ఏడాది తిరగకముందే కుల గణన పూర్తి చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఫిబ్రవరి 4న చట్టసభల్లో బిల్లులు పెట్టాం. అందుకే ఫిబ్రవరి 4న సోషల్ జస్టిస్ డే గా ప్రకటించాం' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణలో రిజర్వేషన్లు పెంచుకోవడానికి అనుమతి ఇస్తే 10 లక్షల మందితో సభ పెట్టి మోదీని సన్మానిస్తాం. రిజర్వేషన్ల పెంపు కోరుతూ ఈ అంశంపై ఢిల్లీలో ధర్నా చేపట్టాల్సి వచ్చింది. బండి సంజయ్ బీసీల కోసం ప్రాణం ఇస్తామంటున్నారు.. ఆయన ప్రాణం మాకు వద్దు.. వందేళ్లు ఆయన జీవించాలి.. మాకు రిజర్వేషన్లు పెంచితే చాలు. కురుక్షేత్రానికి ముందు అయిననూ పోయి రావలె హస్తినకు అన్నారు.. ఇప్పుడు మేం ధర్మం కోసం హస్తినకు వచ్చాం. న్యాయమైన బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీ వచ్చాం.. ఇకపై ఢిల్లీకి రాము. రిజర్వేషన్ల పెంపునకు బలహీన వర్గాలు ధర్మ యుద్ధం ప్రకటించాలి. మోదీ బీసీ రిజర్వేషన్లు ఆమోదించకపోతే ఎర్రకోటపై జెండా ఎగురవేసి రిజర్వేషన్లు సాధిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.






# ఎల్ఆర్ఎస్ రాయితీ పొడిగింపు

ప్రజా గొంతుక డెస్క్ లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) రాయితీ గడువును తాజాగా సర్కార్ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగిస్తున్నట్లు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.ఏప్రిల్ 30వ తేదీ వరకు ఈ గడువు పొడిగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించింది.గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించింది. ఈ నేపథ్యంలోనే ఎల్ఆర్ఎస్ ఫీజును 25% రాయితీతో చెల్లించేందుకు అవకాశం కల్పించింది. ఇందు కోసం మార్చి 31వ తేదీ వరకు గడువు విధించింది. అయితే రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినా ఆశించిన మేర రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి ప్రభుత్వం అనుకున్నంతమేర స్పందన రాకపోవడంతో తాజాగా ప్రభుత్వం పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ఆ గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

## భూముల వివాదంపై స్పందించిన కేంద్రం

ప్రజా గొంతుక డెస్క్సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంతంలోని భూముల వేలం తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ టార్గెట్‌గా ప్రతిపక్ష పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తున్నాయి.భూములు అమ్మితేగాని ప్రభుత్వం నడవదా అంటూ బీజేపీ ప్రశ్నిస్తోంది. కంచ గచ్చిబౌలి 400 భూముల విషయంలో చర్యలు తీసుకోవాలంటూ బీజేపీ నేతలు.. ఇప్పటికే.. కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు.. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. దీనిపై పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ స్పందించింది.. దీనిపై సమగ్ర నివేదికను కోరుతూ తెలంగాణ ప్రభుత్వానికి లేఖ రాసింది.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అటవీ భూమిని స్వాధీనం చేసుకునే విషయానికి సంబంధించి పూర్తి వివరాలతో రిపోర్ట్ ఇవ్వాలని కోరింది.





## తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీపికబురు ప్రకటించినది. రాష్ట్రంలో కొత్తగా మరో విమానాశ్రయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఎన్డీయే సర్కారు.ఇప్పటికే మామునూరు విమానాశ్రయానికి కేంద్రం ఆమోదం తెలుపగా.. ఇప్పుడు ఆదిలాబాద్ లో విమానాశ్రయం ఏర్పాటుకు అనుమతి ఇచ్చిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి ఇదే నిదర్శనమని మంత్రి వ్యాఖ్యానించారు.ఆదిలాబాద్ జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలందరికీ ఇది శుభవార్త అని మంత్రి పేర్కొన్నారు. ఇంతకుముందు మామునూరు విమానాశ్రయానికి అనుమతులు సాధించిన తెలంగాణ ప్రభుత్వం.. ఇప్పుడు ఆదిలాబాద్ విమానాశ్రయానికి కూడా అనుమతులు సాధించడం పట్ల హర్షం గొప్ప విషయం అన్నారు. ఆరు నెలల వ్యవధిలోనే రెండు విమానాశ్రయాలకు అనుమతులు రావడం పట్ల కోమటిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## రైతు మహోత్సవం

ప్రజా గొంతుక డెస్క్ ఈనెల 11 నుండి 14 వరకు అగ్రి హార్టీ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతు మహోత్సవం - 2025 ను నిర్వహిస్తున్న రాష్ట్ర రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డితోపాటు సభ్యులు భవానీరెడ్డి, గోపాల్రెడ్డి, కేవీఎన్.రెడ్డి తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల రైతులు పండించే ఉత్పత్తులు, యంత్రపరికరాలు ఈ ఎక్స్పోలో ప్రదర్శనకు ఉంటాయన్నారు. రైతులతోపాటు సామాన్య ప్రజలు కూడా ఈ ఎక్స్పోలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం బీఆర్ భవన్ లో వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలకు కారణం అనేక కారణాలున్నాయన్నారు. పంట సాగుచేసినప్పుడు రేటు ఉంటుందని, కానీ ఆ దిగుబడి మార్కెట్కు పోయేసరికి ధర పడిపోతోందన్నారు. పంట పండించే రైతుకు పెట్టుబడి పెరుగుతుంటే... లాభసాటి ధర మాత్రం రావడం లేదని మండిపడ్డారు. దేశంలో వ్యవసాయ కమిషన్ మొదటిది పంజాబ్లో ఉండగా రెండోది తెలంగాణలోనే ఉందన్నారు. రైతు సంక్షేమం కోసం విశాల దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి రైతు కమిషన్ ఏర్పాటు చేశారని స్పష్టం చేశారు.



# మృతులకుటుంబాలను పరామర్శించిన

## టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట పట్టణానికి చెందిన వడ్డెర కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపోలు వెంకట్ స్వామి, 16వ వార్డు బి ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్ భర్త వేల్పుగొండ రాజు, నర్సంపేట ప్రముఖ వ్యాపారి మల్లాది శ్యాంసుందర్ రెడ్డి గార్లు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ ఓర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ములుకల సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దూడేల సాంబయ్య, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, మాజీ వార్డ్ మెంబర్ గాజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల చరణ్ గౌడ్, బీరం భరత్ రెడ్డి, 16వ వార్డు ఇంచార్జ్ బాణాల శ్రీనివాస్, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, ఓర్సు సాంబయ్య, ఓర్సు శ్రీనివాస్, గోపు మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

# సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని

## ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముగ్ధంపురం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చీకటి స్వరూప ఓదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగంటి కుమారస్వామి, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి, ఉపాధ్యక్షులు ఇస్లావతు నరాన్, సానపల్లి నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మకట్టయ్య, వెల్దండి మధు %=వూ%, గన్నోజు రవీంద్ర చారి, అల్లి అశోక్, పల్లకొండ రమేష్, బండారి సతీష్, కోల రవికుమార్, కొల భాస్కర్, ముత్యం వీరన్న, చల్ల శ్రీనివాసరెడ్డి, మంద రమేష్, పైడిపెల్లి కుమారస్వామి, ఆంగోతు ఈరియా %o/శీ% హరియా, చాందావత్ బద్రు నాయక్, చందవంతు రాములు, హనుమకొండ మహేష్, గాదె శ్రీధర్, కోల కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ అర్షనపెల్లి వెంకటేశ్వరరావు, యువజన నాయకుడు మామిడాల సాయి తేజ, కుండే రాజు, గ్రామ ప్రజలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,

# యూనివర్సిటీ భూముల అమ్మకాలను వెంటనే విరమించుకోవాలి.సీపీఎం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం::ఏప్రిల్::02




హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కోరుతూ నిడమనూరు లో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు మాట్లాడుతూ..ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమిని అక్రమంగా అమ్మకానికి పెట్టిందని వారన్నారు. దొంగచాటుగా రాత్రికి రాత్రి జేసీబీ లతో అటవీ సంపద ను నాశనం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ నగరానికి ఆక్సిజన్ అందించే అటవీ సంపద ను, అక్కడ ఉన్న వన్యప్రానులను కాపాడాలి అన్నారు. యూనివర్సిటీ భూములు అమ్మకాలు నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, పోరాడుతున్న విద్యార్థి సంగం, సి పి ఎం నాయకుల అక్రమ అరెస్ట్ లు సరైనది కాదని అన్నారు. యూనివర్సిటీ భూములు అమ్మకాలను సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందని వారు తెలిపారు. ప్రభుత్వం నియంత పోకడలు మాని,ఆ భూములను యూనివర్సిటీ అభివృద్ధి కి కేటాయించాలని,అందుకు సీపీఎం పోరాటాలు నిర్వస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్, ఆకారం నరేష్,కుంచెం శేఖర్, వింజమూరు శివ, తోటపల్లి బాల నారాయణ, ముత్యాల కేశవులు, పుల్లయ్య,శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, లింగయ్య, మధు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ యూనివర్సిటీ సహాయ ఆచార్యుడికి

## సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత...రక్తానికి ప్రత్యామ్నాయం లేదు..

## ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్‌జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.



తెలంగాణ యూనివర్సిటీ సారంగాపూర్ లోని బి.ఎడ్ కళాశాలలో సహాయ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ కు ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బచ్చు శ్రీధర్ కుమార్ సహకారంతో ఆయుష్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 నుండి ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరుగుతుందని ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సకాలంలో అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలోనే 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకొని దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ ఘనతను సాధించడం జరిగిందని అన్నారు వైద్యరంగం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదాతలు ముందుకు వస్తేనే ప్రాణాలను కాపాడవచ్చునని సకాలంలో రక్తాన్ని అందజేసిన బచ్చు శ్రీధర్ కుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి పంపించాలని విజ్ఞప్తి చేశారు.

# సన్న బియ్యంపంపిణీకార్యక్రమం

## ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్

ప్రజా గొంతుక ఏప్రిల్ 2 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం కార్యక్రమం మండలం లోని జగన్నాథపురం లో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచన మేరకు ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పామర్తి కృష్ణ,కవులూరి ప్రసాద్,కొప్పుల రాంబాబు,సెనగపాటి రవి,గాదె తిరుపతిరెడ్డి, సురభి రాజేష్,షేక్ జానీ,మడకం చిరుమప్ప,కుంజా వినోద్,మరీదు నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సేల్స్ మెన్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం.

కామారెడ్డి. ప్రజాగొంతుక./మాచారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.



కామారెడ్డి జిల్లామాచరెడ్డి మండలం...దేశ చరిత్రలోనే పేదలకు ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేదల సంక్షేమం అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని కామారెడ్డి జిల్లా మాజీ యూత్ జాయింట్ సెక్రటరీ అజ్జుబాయ్ అన్నారు రేషన్ ద్వారా పేదలకు బియ్యం పంపిణీ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిన సందర్భంగా బుధవారం రోజున విలేకరులతో మాట్లాడిన ఆయన ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలని లక్ష్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తే ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు పేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు కుటుంబంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ద్వారా 6 కిలోల సన్న బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ గారి కృషితో అటు సంక్షేమం ఇటు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు వందల కోట్ల నిధులతో ఇప్పటికి కామారెడ్డి మున్సిపాలిటీలో మరియు మాచరెడ్డి మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు గ్రామాల అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు

# రహదారులను కంకర పరిచి వదిలేయడంతో దుమ్ము ,దూళి తో...ప్రజల ఇబ్బందులు.

గద్వాల జిల్లా ప్రతినిధి 2 ఏప్రిల్ (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలంలోని శాంతినగర్ నుండి రాజోలి వెళ్లే రహదారుల్లో కంకర పరిచి వదిలి వేయడంతో ఆ రోడ్డు ప్రక్కన ఉన్న గృహస్తులు, దుకాణాదారులు దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలలో వివాహం కావలసిన యువకుడు దుమ్ము ధూళితో అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యాడు. దుమ్ము ధూళితో ఉదయం ,సాయంత్రం స్థానిక పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం నీరు కూడా పట్టకుండా ఉండడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.ఇప్పటికైనా.. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వెంటనే.. కంకర పరిచి వదిలేసిన రహదారులలో తారు రోడ్డు వేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు .

# బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని...

## జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కుమార్,

గద్వాల జిల్లా ప్రతినిధి 2 ఏప్రిల్( ప్రజా గొంతుక):





గద్వాల జిల్లా కలెక్టరేట్ లో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని అన్నారు. బడుగు కులాలను ఏకంచేసిభూస్వాములు, మొగల్ లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో ప్రజలకు అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సి సంక్షేమ శాఖ అధికారిని సరోజ, వివిధ శాఖల అధికారులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం రెండూ చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 2 కొండమల్లేపల్లి







కొండమల్లెపల్లి మండల కేంద్రంలోని కొండమల్లేపల్లి బస్ స్టాండ్ మరియు అంబేద్కర్ చౌరస్తా వద్ద రెండు చలివేంద్ర కేంద్రాలను బుధవారం కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు ఏర్పాటు చేసి చలివేంద్ర కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించరు.బస్ స్టాండ్ వద్దనున్న చలివేంద్ర కేంద్రాన్ని %ణవీ% రమేష్ బాబు ప్రారంభించారు.అనంతరం దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ సామాన్య ప్రజల దాహర్తిని తీర్చడం కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కొండమల్లెపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, ఏరుకొండ రాము, ఇస్లావత్ సురేష్ నాయక్,కందుల వెంకట్ రెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆకలి తీర్చడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం

–ఉగాది కానుకగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ సీఎం రేవంత్ రెడ్డి,

గద్వాల జిల్లా ప్రతినిధి 2 ఏప్రిల్ (ప్రజా గొంతుక):



పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ నేడు గద్వాల జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ కానుకగా పేద ప్రజల కోసం ఉగాది నాడు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. నేటి నుండి ప్రతి నియోజకవర్గ%శీ%లో ఎమ్మెల్యేలు, అధికారులచే రేషన్ షాపు నందు సన్నబియ్యంపంపిణీనిర్వహించారు. ఇందులో భాగంగా గద్వాల పట్టణంలో 35, 26 వార్డ్ లో రేషన్ షాప్ నందు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు.ఎమ్మెల్యే జిల్లాకలెక్టర్,నాయకులు,కార్యకర్తలు,రేషన్ డీలర్లు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా పేద ప్రజలకు సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ .. గతంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు పేద ప్రజల ఆకలిని తీర్చాలని ప్రతి ఒక్కరూ పేదవారు కూడా కడుపునిండా అన్నం తినాలని దూర దృష్టితో ఆలోచించి రేషన్ షాపు ద్వారా రెండు రూపాయలకే బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. పేద ప్రజల ఆకలి తీర్చడానికి ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయానికి ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన వారు కూడా అదేవిధంగా పేద ప్రజలకు బియ్యమును పంపిణీ చేయడం జరిగింది. కానీ నేడు ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం నేతృత్వంలో దేశంలో ఎక్కడలేని విధంగా చారిత్రాత్మకమైన విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద కడుపునిండ అన్నం తిని ఆరోగ్యంగా జీవించాలని ప్రభుత్వమే రైతుల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేసి బియ్యముగా తయారుచేసి రేషన్ షాపుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపు నందు ఉన్న షాపు నందు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొన్నారు.మార్కెట్లో సన్న బియ్యం కొనాలంటే కిలో 40 రూపాయలు ప్రభుత్వం ఎంత కష్టమైనా పేద ప్రజల ఆకలి తీర్చాలన్న ముఖ్య ఉద్దేశంతో ఉచితంగా అందించడం జరుగుతుంది కాబట్టి ప్రజలందరూ ఈ విషయాన్ని గ్రహించి ఈ బియ్యాన్ని మీ కుటుంబ సభ్యులతో సద్వినియోగం చేసుకోవాలి విక్రయ దారులకు బియ్యము బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవడం వల్ల ప్రభుత్వ ధనాన్ని వృధా చేసినవారు అవుతారు అన్నం పరబ్రహ్మ స్వరూపం కాబట్టి ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు త్వరలోనే ప్రజలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల ఆకలి తీర్చాలన్న దృష్టిలో ఉంచుకొని ఉగాది పండుగ కానుకగా సీఎం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నేటి నుంచి ప్రతి జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రజల్లోకు అందుబాటులో తీసుకురావడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్క పేదవారికి ఉచితంగా సన్న బియ్యం రేషన్ షాపులో పంపిణీచేయడంజరుగుతుంది.ప్రజలందరూ ఈ బియ్యం రేషన్ షాపు ద్వారా తీసుకువెళ్లి మీ కుటుంబ సభ్యులు ఉపయోగించుకోవాలి దీనిని తప్పు దారిని పట్టించే విధంగా బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు చేయరాదు అని సూచించారు. ప్రభుత్వం పేద ప్రజల ఉద్దేశం చుకుని ఎంత కష్టమైనా పేద ప్రజల ఆకలి తీర్చాలని ముఖ్య లక్ష్యంతో ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వీరాపురం రామ్ లక్ష్మణ్.కు శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మినేని రమేష్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో భాగంగా పీసీసీ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలకు ఇన్చార్జిలను నియమించగా అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండల ఇంచార్జిగా కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మరియు ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరాపురం రామ్ లక్ష్మణ్ ని నియమించడం పట్ల ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రమేష్ హర్షం వ్యక్తం చేస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.



# ఘనంగా పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

వరంగల్ జిల్లా పశ్చిమ నియోజకవర్గంలో నయీమ్ నగర్ లో గవర్నమెంట్ అప్పర్ ప్రైమరీ స్కూల్ గోపాలపూర్ లో 01-04-2025 నాడు 1993-1994 బ్యాచ్ సెవెంత్ క్లాస్ మెంట్స్%డ%మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో మహమ్మద్ రహీం పాషా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.అనంతరం క్లాస్మేట్స్ అందరూ కేక్ కటింగ్ చేయించి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బాణసంచలు,టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.కేక్ కటింగ్ కార్యక్రమం తర్వాత మహమ్మద్ రహీం పాషా ఇచ్చిన విందులో అందరు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ,మహమ్మద్ గఫర్,మహమ్మద్ నసీబ్ ఖాన్,మహమ్మద్ అంజద్,మహమ్మద్ సాదిక్,మహమ్మద్ ఆరిఫ్,మహమ్మద్ ముస్తాక్,ములకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలసిన రాజ వంశీయులు,కుటుంబ సభ్యులు..

గద్వాల జిల్లా ప్రతినిధి 2ఏప్రిల్ (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లో కొన్ని రోజుల నుండి రగులుతున్న కొత్తబావి (జానకమ్మ బావి) గురించి రాజ వంశీయులు కిష్టారెడ్డి బంగ్లా వంశస్థులు జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ ను సుహాసిని రెడ్డి, విక్రమాసింహ రెడ్డి, వెంకట కృష్ణారెడ్డి కలసి బావుల చరిత్ర నేపథ్యం గురించి కలెక్టర్ కు వివరించారు. గద్వాల చరిత్రను ఇక్కడ కట్టడాలను ఆధారంగా తీసుకోని సినిమాలు తీసి దేశచరిత్రలో అరుంధతి కోట అంటే "గద్వాల" గద్వాల అంటే "అరుంధతి"గా ప్రతి వ్యక్తికి తెలిసిందన్నారు.అలాంటి నేపథ్యం వున్న గద్వాల శిల్పసంపద నేడు కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసుకొంటూ చరిత్ర ఆనవాలు లేకుండా చేసే వ్యక్తులపై చట్టరీత్యా చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ప్రజాసంఘాలు, అఖిలపక్షం నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, సిపిఎం, సీపీఐ జిల్లా నాయకులు ఆంజనేయులు, నర్సింహా, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహన్ రావు లు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు ఆపదలో ఉన్నారంటే తప్పకుండా ఆదుకుంటా.

తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 2:





మెదక్ జిల్లా.శివంపేట మండలం, రత్నాపూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వాటర్ మాన్ బ్యాగరి కిష్టయ్య వాళ్ల తండ్రి అనారోగ్యం కారణం వల్ల మృతి చెందడం జరిగింది. ఆ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం నగదు 5000 వేల రూపాయలు మరియు నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేశారు.అలాగే అదే గ్రామానికి చెందిన బెస్త బాలమణి భర్త బాలేష్ అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆ బాధిత కుటుంబానికి పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ ఆర్థిక సాయం నగదు 5000 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి,కుమ్మరి శంకర్,అశోక్ సెట్, విజయ్,రవీందర్ గౌడ్,బొగ్గుల శ్రీనివాస్,బొగ్గుల కుమార్,బాలేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ మీద తప్పుడు ప్రచారాలు వద్దు

జనసేన పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు తాళ్లూరి డేవిడ్ మీడియాతో మాట్లాడుతూ ఇటీవల మరణించిన పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాకుండా కొంతమంది ప్రమాదవశాత్తు జరిగిన మరణాన్ని కూడా కొంతమంది రాజకీయ లబ్ధికోసం కులాల మధ్య మతాల మధ్య మత ఇద్వేషాల రచ్చ కొట్టుకుంటూ వారి స్వలాభం గురించి జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. పోలీసులు మీడియా మిత్రులు సిసి ఫుటేజీలు ఆధారంగా నిజ నిజాలు బయట పెడుతున్నారు. తెలుగు రెండు రాష్ట్ర ప్రజలందరూ గమనించగలరని కోరుకుంటూ ఈ సందర్భంగా తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుల పొన్నం తరుణ్ గౌడ్ కు ఘన స్వాగతం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశానికి విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, నల్లగొండ జిల్లా ఇంఛార్జి పొన్నం తరుణ్ గౌడ్ కి చౌటుప్పలో స్వాగతం పలికిన నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ మరియు చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు గట్టు సాయిసుందర్ ముదిరాజ్ ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్డి శివ శంకర్,చౌటుప్పల్ మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముప్పిడి కృష్ణ చైతన్య గౌడ్,గుజ్జరి శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిలు చింతల శివ ప్రసాద్,ఏలే మురళి,ఆవుల రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్వర్ధంతి

ఔరంగజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూయించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు.
బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి,తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన గొప్ప వీరుడు.
మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతిని పురస్కరించుకొని మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.తర్వాత పాపన్న గౌడ్ విగ్రహం దగ్గర పలువురు ముఖ్య నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ఔరంగజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూయించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడని కొనియాడారు.బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి,దొరల అరాచకాలను, మొగలాయి దౌర్జన్యాలను, ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన గొప్ప వీరుడు పాపన్న గౌడ్ అని అన్నారు.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బిసి వర్గీకరణ బిల్లును అమలు పరుచాలాని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్,మాలే నారాయణ గౌడ్,మాలే వెంకటయ్య గౌడ్,దళిత సంఘాల నాయకులు నాగని వెంకట్రాములు,విజయ్ గౌడ్, కుమార్ గౌడ్,రామచంద్రయ్య గౌడ్, అమృతయ్యా గౌడ్,అశోక్ గౌడ్, వెంకటేష్ గౌడ్,పెంటయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్,గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





అన్నదాతల సంక్షేమం ప్రజల ఆరోగ్యమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతోనే సన్న బియ్యం పథకం రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు. సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం మధిర మండలం తొర్లపాడు గ్రామం నందు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి మల్లు భట్టి విక్రమార్క్ అందిస్తున్నారని అన్నారు.. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచనా సంకల్పం తో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టిందనీ అన్నారు, దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఐలూరి సత్యనారాయణ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ తొర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు కాశీబోయిన లక్ష్మణ్ రాజు వాసిరెడ్డి రవికుమార్ వాసిరెడ్డి వెంకటరావు బొబ్బిల వీర వెంకయ్య కాశీబోయిన శేషు కుమార్ వేల్పుల సాంబయ్య వేల్పుల సత్యనారాయణ షేక్ వుద్దండు రామకృష్ణ పెసరమల్లి వెంకటేష్ ఐలపోగు దాసు కాటయ్య నాగేశ్వరావు కాశిపోయిన కొండయ్య మాధవరావు గంజినబోయిన శివ షేక్ నాగుల మీరా షేక్ బికార్ వేల్పుల దానమ్మ సేవా వెంకటేశ్వరావు వాసిరెడ్డి కోటేశ్వరావు బొబ్బిళ్ళ వీర వెంకయ్య మల్లికార్జున్ మల్లారెడ్డి దర్శనాల వెంకటేశ్వర్లు రామారావు కుమారి బసవమ్మ సురేష్ సీతయ్య బాబు ప్రవీణ్ తదితరులు పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ప్రియతమ నాయకులు మరియు మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేశారు





# వలిగొండలో.సిపిఎం రాస్తారోకో.

వలిగొండ ఏప్రిల్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (%ఎజఖ%) భూములను రాష్ట్ర ప్రభుత్వ ఆక్రమణ విషయంలో విద్యార్థి సంఘ నాయకులను మరియు సిపిఎం పార్టీ ప్రజాసంఘాల నాయకత్వాన్ని రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం రోజున వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ చెందిన 400 ఎకరాల భూముల విషయంలో అక్రమ వేలం వేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అదేవిధంగా యూనివర్సిటీకి చెందిన 1500 ఎకరాల భూమిని వెంటనే యూనివర్సిటీ కి రిజిస్ట్రేషన్ చేయాలని యూనివర్సిటీ భూముల రక్షణకై పోరాడుతున్న విద్యార్థి సంఘ నాయకులపై రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం నాయకుల పై పెట్టిన అక్రమ కేసుల్ని ఎత్తువేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచందర్,దుబ్బ లింగం, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,నాయకులు చేగురి నరసింహ,రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య, ద్యానబోయిన యాదగిరి, వేముల నాగరాజు, మాదుగుల వెంకటేశం, మైసొళ్ల నరేందర్,వనం బాను చందర్,నరసింహ,తదితరులు పాల్గొన్నారు,



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి...

పూలమాలలు వేసి నివాళులు అర్పించిన...జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..
బిమున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్..- గద్వాల జిల్లా ప్రతినిధి 2 ఏప్రిల్ (ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా గద్వాల గౌడ కులస్తుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గఇంచార్జీసరితమ్మమున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్..హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ మత దుర్హంకారులైన కుతుబ్ షాహి లను, మొగల్ చక్రవర్తులను ఎదిరించిన తొలి తెలుగు జాతీయ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్%ొ%”అని అన్నారు. 17వ శతాబ్దంలోనే అగ్రకుల, అగ్రవర్ణాల మతోన్మాదుల ఆధిపత్య దోపిడీ పీడనలను బహుజనులను కలుపుకొని ఎదిరించిన శూరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. రాజులకు, చక్రవర్తులకు దీటుగా సామాన్యుడు తలుచుకుంటే రాజ్యాధికారం చేపట్టగలడనే విశ్వాసాన్ని మూడున్నరశతాబ్దాల పూర్వమే నిరూపించిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తుచేసారు. ప్రస్తుతం దేశంలో ఏలుబడిలో ఉన్న మతోన్మాద ప్యాసిస్టులను వ్యతిరేకించకపోతే దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకని సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని ఆయన ఆశయాలనుతీసుకొని,బహుజనులందరినీ ఐక్యం చేశారని సరితమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్,పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,మధుసూదన్ బాబు,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పాతపాలెం ఆనంద్ గౌడ్, శెట్టి ఆత్మకూరు కృష్ణయ్య గౌడ్,తాటికుంట జనార్ధన్ గౌడ్, తుంకుంట కృష్ణయ్య గౌడ్, రామన్ గౌడ్, శ్రీధర్ గౌడ్,, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు భాస్కర్ యాదవ్, డిటిడిసి నర్సింహులు, నాగరాజు, ఎల్లప్ప,యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ యేసు,డి.ఆర్.శ్రీధర్.,శెట్టి ఆత్మకూరు లక్షణ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి,టిఎన్ఆర్ జగదీష్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, వెంకట్రాములు గౌడు,పటేల్ శ్రీనివాసులు,సద్దనోముపల్లి గోపాల్, పెదొడ్డి రామకృష్ణ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులు,చింతరేవుల కృష్ణ గౌడ్ మల్లికార్జున గౌడ్, తప్పెట్లమోర్స్ రంగస్వామి గౌడ్, దడవాయి నర్సింహులు,అమరవాయి రవి గౌడ్ తదితరులు ఉన్నారు..

# ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. సిపిఎం డిమాండ్

సిపిఎం ధరూర్ మండల ప్రెస్ నోట్, గద్వాల జిల్లా ప్రతినిధి 2ఏప్రిల్ (ప్రజా గొంతుక ):



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ధరూర్ మండల సిపిఎం నాయకులు దేవదాసు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం ధరూర్ మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తా ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత ప్రమాణాలను కలిగి భవిష్యత్ తరానికి అత్యున్నత స్థాయి అధికార యంత్రాంగాన్ని శాస్త్రవేత్తలను అందిస్తున్న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాల్లో నూతన కోర్సులను ప్రవేశపెట్టి పరిశోధనలకు అధిక నిధులను వెచ్చించడం మానేసి విశ్వవిద్యాలయ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు.తమ భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న హెచ్ సి యు విద్యార్థుల పట్ల పోలీసులు కర్కషంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.విద్యార్థులు చేస్తున్న పోరాటాలకు అండగా హెచ్ సి యు ని ముట్టడించిన సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టారని విమర్శించారు. విద్యార్థులు నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని భూములను విశ్వవిద్యాలయానికి అందించే వరకు విద్యార్థుల పక్షాన పోరాడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మేకలనరసింహులు,ప్రవీణ్,మోష,గోవిందు, వినయ్,ఆంజనేయులు, నరసింహలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నిర్వహించిన ధర్నా ర్యాలీ నిరసన కార్యక్రమాలు గ్రాండ్ సక్సెస్

బోనకల్ మండల సిపిఎం పార్టీ..ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు






తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయుటకు సిపిఎం బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా ర్యాలీ మరియు తహసిల్దార్ ఆఫీస్ ముందు నిర్వహించిన నిరసన జయప్రదం చేయడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం మధుర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గారెంటీలను వెంటనే నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి అమలు చేయాలని అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని పరిశ్రమల స్థాపన పేరుతో కార్పొరేట్లకు దార దత్తం చేయడాన్ని వెంటనే ఉపసహరించుకోవాలని లేనిచో మండల స్థాయిలో చేసిన ఉద్యమాన్ని రాష్ట్రస్థాయి వరకు వ్యాపింప చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బోనకల్ తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు సమస్యలతో కూడిన వినపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు శాఖ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

తెలంగాణ సాయుధ పోరాటం రావడానికి,భూమి,భుక్తి,వెట్టి చాకిరి విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వం ప్రధాన కారణం.ఏడవ నిజాం రాజు మీర్ ఉస్మాన్ ఖాన్ కాలంలో




తెలంగాణ ప్రజలు దుర్భరమైన పరిస్థితిని ఎదుర్కొన్నారు.నిజాం అండదండతో గ్రామాల్లో జాగీర్దారులు,భూస్వాములు,దేశముఖ్ దేశపాండేలు,దొరలు పేట్రేగిపోయి ప్రజలనువిపరీతంగా పీడించేవారు.అలాంటి వారిలో ఒకడు విస్నూర్దేశముఖ్ రాంచంద్రారెడ్డి.60 గ్రామాలకు మకుటం లేని మహారాజు.అతని ఆగడాలకు హద్దు,పద్దూ లేదు.పరమ కిరాతకుడు.భువనగిరిలో 1944 ఆంధ్రమహాసభ (సంఘం) సమావేశం చైతన్యంతో కడివెండిలో గ్రామ సంఘం ఏర్పడింది.ఊరిజనమంతా ఒక్కో 'అణా' చెల్లించి సంఘంలో జేరి,గ్రామ రక్షణదళంగా ఏర్పడి ఎదురు తిరిగారు.సంఘం అండతో దొరసాని జానమ్మకు పన్ను కట్టడం మానేశారు.పన్ను చెల్లించని వారిపైన ముఖ్యంగా జానమ్మకు ఎదురు తిరిగిన దొడ్డి మల్లయ్యకుటుంబంపై ఒత్తిడి పెరగగా తన సోదరుడికి కొమురయ్య కూడాఅండగా నిలబడ్డాడు.ఈ సందర్భంగా దొరసానికి జరిగిన అవమానానికి ప్రతీకారంగా1946 జూలై 4న దేశముఖ్ రాంచంద్రారెడ్డి మామ గడ్డం నర్సింహా రెడ్డి నేతృత్వంలో ప్రజా నాయకుడిగా ఎదిగిన ఎర్రంరెడ్డిమోహన్రెడ్డి,నల్లా నర్సింహను హత్య చేయాలని కుట్రపన్నిఅందులో భాగంగా దేశముఖ్ అనుచరుడు మస్కీనలీనాయకత్వంలో 40 మంది గుండాలు కడవెండి గ్రామంలోకివచ్చారు.చీకటి పడే సమయంలో గుండాలు బండ బూతులుతిడుతూ రెచ్చగొడుతూ కార్యకర్తల ఇండ్లపైకి రాళ్ళు రువ్వడంప్రారంభించారు.సంఘం ఆర్గనైజర్ కె.రాంచంద్రారెడ్డితో పాటురెండు వందలమందికి పైగా ప్రజలు ఆంధ్రమహాసభకు జై,సంఘంవర్ధిల్లాలి,దేశముఖ్ దౌర్జన్యాలు నశించాలి' అంటూ నినాదాలతో ఆప్రాంతమంతా హోరెత్తిస్తూ ర్యాలీగా బయల్దేరారు.దొడ్డి కొమురయ్య తన అన్న మల్లయ్యతో కల్సి ముందు వరుసలోనిలిచాడు.గడ్డం నర్సింహరెడ్డి,మస్కీనలీ అనుచర గుండాలు ఎటువంటి హెచ్చరికలు లేకుండానే ర్యాలీ గఢీని సమీపించగానేజరిపిన తుపాకీ కాల్పుల్లో ఓ తూటా దొడ్డి కొమురయ్య పొట్టలోకిదూసుకుపోగా,'ఆంధ్ర మహాసభకు జై' అంటూ అక్కడికక్కడేప్రాణం విడిచాడు.కొమురయ్య మృత దేహాన్ని జనగాం తరలించిపోస్టుమార్టం నిర్వహించి నెల్లుట్ల గ్రామం వద్ద పూడ్చిపెట్టారు.కొమురయ్య హత్యను నిరసిస్తూ తెలంగాణ అంతటా నిరసనలు,ఆందోళనలు జరిగి తెలంగాణ కొలిమై మండడంతో సాయుధవిప్లవోద్యమం ప్రారంభమైంది.తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ప్రపంచ చరిత్రలోవీరుడిగా చిరస్థాయిగా నిలిచాడు.(నేడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ప్రజాగొంతుక న్యూస్ ప్రత్యేక కథనం)సేకరణ :ఎడిటర్ గుండా రాజు

# ఏఐవైఎఫ్ మండల కార్యదర్శిగా సుద్దాల సాయికుమార్

వలిగొండ ఏప్రిల్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి



ఏఐవైఎఫ్ వలిగొండ.మండల కార్యదర్శిగా అరూర్ గ్రామానికి చెందిన సుద్దాల సాయికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం నిరంతరం ప్రజల పక్షాన ఏఐవైఎఫ్ పక్షాన పోరాటాలు చేస్తామని ఆయన అన్నారు ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర రాష్ట్ర పాలకుల తీరును నిరసిస్తూ నిరంతరం పోరాటాలు ఉద్యమాలు ఏఐవైఎఫ్.పక్షాన నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తామని ఆయన అన్నారు

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించాలని విద్యార్థుల అవసరాలకు ఉపయోగపడవలసిన భూములను కార్పొరేట్ శక్తులకు ఇవ్వద్దని డిమాండ్ చేశారు.యూనివర్సిటీ విద్యార్థులకు మద్దతుగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం రోజున చౌటుప్పల బస్టాండ్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 1974లో ఆరు సూత్రాల పథకంలో భాగంగా 2500 ఎకరాలతో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసింది అని అన్నారు.ఆనాటి కాంగ్రెస్ విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి విశ్వవిద్యాలయాలకు ఇస్తే ఈనాటి కాంగ్రెస్ ఆ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం మంచిది కాదన్నారు. విద్యార్థుల పోరాటానికి మద్దతుగా వచ్చిన సిపిఎం నాయకుల పై కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్. మండల కార్యదర్శి గంగాదేవి సైదులు జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా.నాయకులు బండారు నరసింహ.పొట్ట శ్రీను. ఆకుల ధర్మయ్య. బొడ్డు అంజిరెడ్డి. బాతరాజు దశరథ. ఆర్టీవో పాషా.చీర్క సంజీవరెడ్డి.బోయ యాదయ్య. చికూరు ఈ దయ. భావండ్లపల్లి స్వామి ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్. డివైఎఫ్ఐ మధు తదితరులు పాల్గొన్నారు

# ఎహెచ్ సి యూ భూముల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థుల పై లాఠీచార్జిని తీవ్రంగా ఖండించండి

సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నేత యం గిరి.. ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కోరుతుందిసెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాలు భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం దృక్పథంతో ప్రభుత్వం తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ విద్యార్థులు శాంతియుతంగా నేడు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. భారీ యంత్రాలు బుల్డోజర్లతో క్రేన్ లతో చెట్లను నరికివేయడానికి వ్యతిరేకంగానూ పర్యావరణం పరిరక్షించాలని ఇప్పటికే హైదరాబాద్ పరిసరాలలో సరైన ఆక్సిజన్ కూడా లేదని యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళన పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులతో విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేయించారు ఈ లాఠీ చార్జీలో అనేకమంది విద్యార్థినీ విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు సెంట్రల్ యూనివర్సిటీ భూములను యూనివర్సిటీ అవసరాల కోసమే ఉపయోగించాలి తప్ప దానిలో రియల్ ఎస్టేట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో 40,000 ఎకరాలను భూములను సేకరించడానికి పూనుకున్నది సెంట్రల్ యూనివర్సిటీ భూములు అత్యంత ఖరీదైనవి వీటిపై ప్రభుత్వం కన్ను పడ్డది తక్షణమే యూనివర్సిటీ భూములను లాక్కునే చర్యలు మానుకొని విద్యారంగ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఉమారాణి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 02 ఏప్రిల్ 2025.







రాష్ట్రంలో ఆహార భద్రతకు ప్రభుత్వంపెద్దపీటవేయడంతో పాటు పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా బుధవారం చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామంలో చౌక ధరల దుకాణం నందు సన్న బియ్యం పంపిణి పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు సన్న బియ్యం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ శాతం మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్రం తెలంగాణ అని, బడుగు,బలహీన వర్గాల, అణగారిన,దళిత,గిరిజన, మైనారిటీ ప్రజలకు మూడు పూటలా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో పేదలను పట్టించుకోలేదని ప్రతి పేదవానికి సన్న బియ్యం పంపిణీ చేయాలన్న విప్లవాత్మకమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.రేషన్ కార్డుల మంజూరి విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను గాలికి వదిలేసిందని విమర్శించారు .అది గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు అందించాలని నిర్ణయం తీసుకుందని, త్వరలోనే అందరికీ రేషన్ కార్డుల పంపిణి జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల గురించి ఆలోచిస్తుందని, మరోసారి రుజువైందని చెప్పారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డీవో పి ఉమారాణి గారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఆలోచన చేసి పేదవాడి కడుపు నింపేందుకు ఈ పథకం తీసుకొచ్చారని, పేదలందరు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలకిషన్,మండల రెవిన్యూ అధికారి పివిస్ ఫణికుమార్,ఎంపీడీఓ నల్ల శ్రీవాణి,జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ సర్పంచులు మందాటి కుమారస్వామి,అమిరెడ్డి శంకరయ్య,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రషీద్,చిన్న గురిజాల గ్రామ పార్టీ అధ్యక్షులు రాగిరి కమలాకర్,కామగోని సూరయ్య,అమిరెడ్డి జయకుమార్,ఎస్ఎంసీ మాజీ చైర్మన్ తాళ్లపెల్లి స్వామి, వెనుకతల ఇంద్రయ్య,బొంత రాజు,గొట్టే శివ కుమార్,గొట్టే ఐలయ్య,చేలగోల రాజు,మైదం అనిల్,భూషణబోయిన ఐలయ్య,రాజబోయిన కుమారస్వామి, పసునుటి పర్శరాములు,నామోజు విద్యాసాగర చారీ,తప్పేట కార్తీక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.లి

# నల్లమల అడవిలో సేవా కార్యక్రమం – విద్యుత్ ఉద్యోగుల సంకల్పం..మారం శ్రీనివాస్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: మిర్యాలగూడ: ఏప్రిల్:02



నల్లమల అడవుల్లో నివసిస్తున్న చెంచు గిరిజన కుటుంబాలకు మద్దతుగా విద్యుత్ శాఖ ఉద్యోగులు ముందుకొచ్చారు. విద్యుత్ బీసీ రాష్ట్ర నాయకులు మరియు సామాజికవేత్త మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ నుండి ప్రత్యేక సేవ బృందం ఏర్పడి, నల్లమల అడవుల్లో ఒక రోజు కార్యక్రమంలో భాగంగా కొల్లం చెంచుపెంటకు చేరుకుంది.అమరాబాద్ రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని ఈ ప్రాంతంలో గిరిజన కుటుంబాలు మౌలిక వసతుల లేకుండా జీవనం సాగిస్తున్న సంగతి తెలుసుకుని, విద్యుత్ శాఖ రెవెన్యూ ఉద్యోగి కళ్లెం శ్రీనివాస్ రెడ్డి తీసుకున్న ప్రోత్సాహంతో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధ్యతగా ముందుకు వచ్చిన విద్యుత్ ఉద్యోగులు ప్రతి కుటుంబానికి దాదాపు ?5,000 పై విలువైన వంటకు సంబంధించిన స్టీల్ సామాన్లు, బిందెలు, బకెట్లు, గిన్నెలు, చేనేత దుస్తులు, దుప్పట్లు అందజేశారు.ఈ సేవా కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, బంగారు రవికుమార్, మల్లోజు పాండురంగ, ఎక్కల శెట్టి కృష్ణ, కుక్కల సతీష్, రాజశేఖర్, కుసుమ విజయ, రాధిక, అరుణ్ కుమార్, గడేరాజు వెంకటేష్, సర్వేశ్వర్, అశోక్, భాస్కర్, అరుణ్ కుమార్, కుసుమ విజయ, గూడూరు శ్రీలత, రామకృష్ణ, గుడిసెల ప్రభాకర్, నాగరాజు, కోటేష్, బాలు తదితరులు పాల్గొన్నారు. చెంచు గిరిజనుల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తాం" అని విద్యుత్ శాఖ సేవా బృందం పేర్కొంది.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు - డిఇఓ రమేష్ కుమార్

చివరి సోషల్ పరీక్షకు 99.75 శాతం హాజరు నమోదు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :



జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ సంఘటనలు జరగకుండా నిర్వహించామని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న చివరి సోషల్ పరీక్షను డీఈఓ రమేష్ కుమార్ పరిశీలించారు. అనంతరం డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు ముగిశాయని డిఇఓ తెలిపారు. ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లు కి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించారన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఏ చిన్న ఘటన కూడా జరగకుండా జిల్లాలో జాగ్రత్తలు పాటించిన చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ల అధికారులు,ఇన్విజిలేటర్లు, పరీక్షల నిర్వహణ అధికారులందరిని డిఇఓ రమేష్ కుమార్ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో తనిఖీ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని అన్నారు. బుధవారం జరిగిన చివరి సోషల్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా నిర్వచించిన 60 పరీక్షా కేంద్రాల్లో 10,555 మంది విద్యార్థులకు గాను 10,529 మంది విద్యార్థులు నేటి సాంఘిక శాస్త్రం పరీక్షకు హాజరయ్యారని, 26 మంది విద్యార్థులు నేటి పరీక్షకు గైర్హాజరయ్యారని,99.75% హాజరు శాతం నమోదయిందని డీఈవో తెలిపారు. గత నెల 21వ తేదీ నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు జిల్లాలో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ పి అమరేందర్, వివిధ శాఖల అధికారులు పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షలు సజావుగా జరిగేలా సూచనలు అందజేశారని, వారి సూచనల మేరకు పరీక్షలను సమర్ధవంతంగా నిర్వర్తించడం జరిగిందని ఈ సందర్భంగా డిఇఓ తెలిపారు.




# వీధి నాటకాలను ప్రోత్సహించాలి

అంతరించి పోతున్న జానపద కళలను ప్రతి ఒక్కరు ఆదరించాలి. వీధి నాటకాల ద్వారా మానవ ధర్మాన్ని,మన సంస్కృతిని కళ్లకు కట్టే విధంగా కళాకారులు చూపించడం శుభపరిణామం.శ్రీ మల్లికార్జున స్వామి మహత్యం వీధి నాటకాన్ని సందర్శించిన కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా దోమ మండలం బండవేలికి చర్ల పరిధిలోని ఊటువల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి భజన భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి మహత్యం వీధి నాటకానికి ముఖ్యఅతిథిగా కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి పాల్గొని భక్తి రసభావంతో సందర్శించనారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతరించి పోతున్న జానపద కళలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు.ఈవీధి నాటకాలకు కళాకారులు జీవం పోస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా విధి నాటకాల ద్వారా మానవ ధర్మాన్ని,మన సంస్కృతిని కళ్లకు కట్టే విధంగా చూపించడం శుభపరిణామమని అన్నారు.నేడు గ్రామాలలో ప్రత్యేకంగా నిలిచిన పౌరాణిక నాటకాలను ప్రచార సాంప్రదాయాలను హిందూ దర్మం ప్రకారం అందరూ ఆదరించి ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బొంగు మల్లేశం,బీసీ సంక్షేమ అధ్యక్షులు గోవర్ధన్,ఊటుపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు,మణికంఠ,ఎల్లయ్య, సత్యనారాయణ,అనంతయ్య, జగన్,నారాయణ,గోపాల్,శివయ్య,వెంకటయ్య,శ్రీశైలం,సిద్ధూ,నర్సింలు,నారాయణ,అశోక్,కృష్ణయ్య,పాత్రధారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :



తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లాలో ఏప్రిల్ 20 నుంచి 26 వరకు జరగబోయే తెలంగాణ సార్వత్రిక ఇంటర్మీడియట్, పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు బుధవారం అదనపు కలెక్టర్ పి అమరేందర్ తన ఛాంబర్లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి పట్టణాల్లో మొత్తం ఎనిమిది సెంటర్లను ఏర్పాటు చేశామని, ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సీకి సంబంధించి 4 సెంటర్లలో 404 మంది విద్యార్థులు, అలాగే ఇంటర్మీడియట్ 4 సెంటర్లలో 736 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు. అలాగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 1 పరీక్షా కేంద్రంలో 307 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఆయా పరీక్షల పూర్తి ఏర్పాట్లను ఆయా మునిసిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. అధికారులందరు పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సాధారణంగా అన్ని పరీక్షల మాదిరిగానే సార్వత్రిక పరీక్షలకు కూడా అవే నిబంధనలు వర్తిస్తాయని, అధికారులందరూ తప్పనిసరిగా పరీక్షల నిబంధనలు పాటించాలని పరీక్షా కేంద్రాల్లోకి సెల్ఫోన్లకు అనుమతి లేదని తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలు ఏప్రిల్ 20 నుండి 26వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 నుండి 12 మధ్యాహ్నం వరకు పదోవతరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మరియు మధ్యాహ్నం సెషన్ మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు ఇంటర్మీడియట్ రెండోవ సంవత్సరం విద్యార్థుల థియరీ పరీక్షల తరువాత, ప్రాక్టికల్ పరీక్షలు ఏప్రిల్ 26 నుండి మే 3, 2025 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివకుమార్, ఆయా మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ అభియన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



దుగ్గొండి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జై బాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ అభియన్ రాజ్యాంగ పరిరక్షణ సమావేశ,పాదయాత్రలో ముఖ్యఅతిగా పాల్గొన్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియు నర్సంపేట నియోజక వర్గ రాజ్యాంగ పరిరక్షణ కో ఆర్డినేటర్ కూచన రవళి రెడ్డి మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ మరియు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మరియు దుగ్గొండి మండల రాజ్యాంగ పరిరక్షణ కో ఆర్డినేటర్ రాజు గార్లు, ఈ సమావేశంలో ముఖ్య అతిధులు ఎర్రబెల్లి స్వర్ణ మరియు కూచన రవళి రెడ్డి గార్లు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమం దేశమంతా చేపట్టామని ప్రతీ ఊరు,గడపకు బాపూజీ,జై భీమ్ లు చేసిన కృషి కనుమరుగవకుండా భవిష్యత్తు తరాలు గుర్తుంచుకునే విదంగా స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితం ప్రతి ఊరు,గడపకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు,మన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హింగే రామారావు,దంజ్య నాయక్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్,ఒలిగే నర్సింగరావు,క్లస్టర్ ఇంచార్జిలు చుక్కా రమేష్,హింగోలి రాజేశ్వర్ రావు,రాము,ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి,రొట్టె రమేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాదాసి సాంబయ్య,%ూ%,బీసీ సెల్ అధ్యక్షులు,మండల పార్టీ ఉపాధ్యక్షులు లోనే శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు వెండి సక్కుబాయి,జిల్లా పార్టీ మహిళా కో ఆర్డినేటర్ కోతి మమత,మండల ఉపాధ్యక్షురాలు మునుకుంట్ల సుజాత,తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీ లు,సొసైటీ ఛైర్మెన్లు,డైరెక్టర్లు,వరంగల్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్,నర్సంపేట బ్లాక్ యూత్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ ,మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,వర్కింగ్ ప్రెసిడెంట్ సుకినె నాగరాజు మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు కొలిపాక బుచ్చయ్య,పొగాకు వెంకటేశ్వర్లు,రాజాబాబు,జంగిలి నగేష్,గడ్డే కృష్ణంరాజు,గాదం రమేష్ ,యూత్ అధ్యక్షులు మరియు మండల నాయకులు,కార్యకర్తలు,యువజన నాయకులు బండారి ప్రకాష్,మట్ట స్వామి,ఎర్రల్ల కమలాకర్,గోరుకుంట్ల నవీన్,పెండ్లి లింగారెడ్డి,కూరతోట సురేష్,అమ్మ రోహిత్,కూచన నాగరాజు,అల్లాపురం ప్రదీప్,నేతాజీ,వివేక్,మంద అనిల్,భూక్య గోపి,కోలుగూరి సుమంత్,ప్రశాంత్,విక్రమ్,వెంకటేశ్వర్లు,నాగరాజు,సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయినరమేష్యాదవ్.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 02 ఏప్రిల్ 2025.



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు , రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్ ప్రారంభించారు . చెన్నారావుపేట మండల పరిధిలోని, రేషన్ షాప్ నెంబర్ 430 2004 వద్ద ఆయన ప్రారంభించి మాట్లాడుతూ,దొడ్డు బియ్యం నిరుపేదలు తినడం లేదని ,సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులు పండించిన సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 బోనస్ అందిస్తుందని , 3 వేల కోట్లు ప్రభుత్వంపై భారం పడుతున్నప్పటికీ సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించిందని, సన్న బియ్యం పక్కదారి పడకుండా చూడాలని, వ్యవసాయానికి అవసరమయ్యే పనిముట్లు సబ్సిడీ రూపంలో ప్రభుత్వ అందిస్తుందని, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని,%అ% నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి కల్పించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ ,మండల నాయకులు బొంత శ్రీనివాస్, జోరు వీరయ్య ,చిట్టె లింగయ్య, మారెల్లి కుమారస్వామి ,తోట రాము, కుండే కుమారస్వామి ,తిరుపతి రెడ్డి ,యూత్ అధ్యక్షుడు లక్కరాజు ,దొంతి సంతోష్, సిద్ధ క్రాంతి ,వెంకటేష్, గొడిశాల స్వామి, విజేందర్, మల్లయ్య , సంపత్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలి. గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగోత్ మోహన్ నాయక్.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 2 కొండమల్లేపల్లి.



దేవరకొండ ఆర్ సి ఏప్రిల్ దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు మంత్రి పదవి కేటాయించాలని దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అంగోత్ మోహన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు . ఎమ్మెల్యే గా రెండుసార్లు , జెడ్పి చైర్మన్ గా పని చేసిన అపార అనుభవం ఉన్న ఎమ్మెల్యే బాలు నాయక్ కు జరగబోయే మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని కోరారు . గత 40 సంవత్సరాల నుండి దేవరకొండ నియోజకవర్గానికి మంత్రి పదవి దక్కలేదని ఈసారైనా ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి కేటాయించాలి అని అన్నారు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికను తీర్చాలన్నారు.ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రజల మనిషని ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా బాలన్న అంటే నేనున్నా అనే మంచి మనసున్న నాయకుడు అని కొనియాడారు . మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే బాలు నాయక్ కు స్థానం కల్పించాలన్నారు.దేవరకొండ నియోజకవర్గ చుట్టుపక్కల ఉన్న గిరిజన తండాలు , దేవరకొండ పర్యాటక కేంద్రంప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి ద్వారానే సాధ్యమన్నారు . ఈ ప్రాంతంలోని పెండింగ్ ప్రాజెక్టులైన ఎస్ఎల్బీసీ పూర్తి అయ్యి ఈ ప్రాంతం సస్య శ్యామలం కావాలంటే మంత్రి పదవి కేటాయించడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు . ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి ఇస్తే ఈ ప్రాంతం ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటుందని తెలిపారు .

# లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చౌటుప్పల మున్సిపాలిటీ కేంద్రంలో గల 14వ వార్డులో షాప్ నెంబర్ 41 చౌక ధరల దుకాణం వద్ద బుధవారం రోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ వార్డ్ కౌన్సిలర్ అందగాల్ల విజయ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. మండలం లోని దండు మల్కాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సన్నబియ్యం పంపిణీ రేషన్ కార్డ్ లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని పేద ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉండే ప్రభుత్వమని అందులో భాగంగానే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వర్కాల రవి పబ్బు శ్రీకాంత్ మల్కాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్ భూపాల్ రెడ్డి అంజాద్ గౌస్ ఖాన్ అశోక్ రవి మహేష్ సాయి పాల్గొనడం జరిగింది



# సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రాపురం ఏప్రిల్ 2,

రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ లో ఉన్న షాప్ నంబర్ 19 పౌరసరఫరాల దుకాణంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న వ్యయం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది.తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఏ,కార్పొరేటర్ కోరారు.వారితో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి,తహశీల్దార్ సంగ్రామ్ రెడ్డి,రేషన్ షాప్ డీలర్స్ ప్రెసిడెంట్ ప్రకాష్,పర్సా శ్యామ్ రావు,స్థానిక నాయకులు మావిన్ గౌడ్,ఐలేష్ ఐలాపూర్,మహేందర్ రెడ్డి,సిఎం మల్లేష్,కుమ్మరి రాజు,శాంతమ్మ,సుంకు స్వామి,రేషన్ డీలర్స్,స్థానిక నాయకులు.

# ఎమ్మెల్యే దొంతికి మంత్రి రావాలని గుంజేడులో పూజలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నర్సంపేట ముద్దుబిడ్డ మన అభిమాన నాయకులు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గారికి మంత్రి పదవి రావాలని గుంజేడు ముసలమ్మ తల్లి ని దర్శించుకొని దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి రావాలని అమ్మ వారి ఆశీస్సులతో మన ప్రియతమ నేత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి మంత్రి పదవి రావాలని గుంజేడ్ ముసలమ్మ అమ్మవారిని దర్శించుకొని ముసలమ్మ తల్లి ఆశీస్సులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పై ఉండాలని అర్చన చేయించిన యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లా గౌడ్ ఈ కార్యక్రమంలో కత్తెరపల్లి కుమార్, పసునూరి సురేష్ నీలకొండ నవీన్, సూర్య చాగంటి యాకన్న, ఉపేందర్, మధు,తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన అధికారులు ప్రజాప్రతినిధులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి శ్రీనివాస్ ఆర్డీవో ఉమరాణి దుగ్గొండి గ్రామ%శీ% లో ప్రారంభించారు కార్యక్రమంలొ ఎమ్మార్వో ప్రభుత్వ అధికారులు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డిగారు మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబుగారు వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డిగారు మార్కెట్ డైరెక్టర్ ధంజా నాయక్ గారు. లింగ రామారావు గారు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం బిజెపి శ్రేణులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుండి పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత రేషన్ ఇస్తున్నటువంటి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ కి రేషన్ షాప్ దగ్గర పాలాభిషేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు హాజరై ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసినారు అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ లిఈ రేషన్ బియ్యం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద వస్తున్నట్టు లబ్ధిదారులకు వివరించి అక్కడ ఉన్న కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని క్లుప్తంగా వివరించే బోర్డును ప్రజలందరూ వీక్షించే విధంగా రేషన్ షాప్ ముందు అమర్చడం జరిగింది అనంతరం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ లిప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ప్రతి సంవత్సరం తెలంగాణకు 10,000 కోట్ల రూపాయలు ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందనిమరియు రాష్ట్రంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఐదు కిలోల బియ్యం చొప్పున ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలోకి మాత్రమే ఖర్చు భరిస్తుందని అంతేకాక రైతుల వద్ద నుండి సేకరించే బియ్యానికి, లిబియ్యం నింపడానికి సంచులకి, సంచులను కట్టే తాడుకి, రవాణాకి, కూలీలకి కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని మరియు ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీతో సహా కేంద్ర ప్రభుత్వం భరిస్తుందిఅలాంటప్పుడు రేషన్ బియ్యం మొత్తం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా చెప్పుకుంటారు అని ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని అన్నారు కాంగ్రెస్ పార్టీకి ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే అర్హులైన నిరుపేదలందరికీ వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆ తర్వాతనే రేషన్ షాపుల యొక్క ప్రారంభోత్సవాలుగాని ఇంకా ఇతర కార్యక్రమాలు అయినా చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఉన్నటువంటి 182 రేషన్ షాపుల్లో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సహాయాన్ని క్లుప్తంగా తెలిపే బోర్డ్లను అమర్చాలనిలిపౌర సరఫరాల శాఖ అధికారులను డిమాండ్ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి , ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ గారు, మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ గారు, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ గారు, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ గారు, ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్ గారు, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్ గారు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ బుద్ధిరెడ్డి ప్రతాప్ రెడ్డి గారు, గంగిడి మహేందర్ రెడ్డి గారు, పొదిల్ల రామచందర్ గారు మరియు జల్లి మధు గారు, జిల్లా నాయకులు ఆబోతు రాజు యాదవ్ గారు,కొంపల్లి రాజు, ముఖిడే ప్రభాకర్, మహిళా మోర్చ నాయకురాలు సూత్రపు సరిత గారు, మార్త సంధ్యారాణి, యువ మోర్చ జిల్లా నాయకులు అచ్చ దయాకర్ గారు, కొంకిస విగ్నేష్ గౌడ్ గారు,మరియు దుగ్యల సమయ్య, జిల్లా ఎస్టీ మోర్చ నాయకులు బానోతు రాజేందర్ మరియు బానోత్ రమేష్ గారు, నర్సంపేట పట్టణ నాయకులు ఠాకూర్ విజయ సింగ్ గారు, కందికొండ శ్రీనివాస్, కాసుల నాగేంద్రబాబు, సామల ప్రవీణ్ కుమార్ గారు, చిలువేరు అన్వేష్ గారు, పురాని దేవేందర్ గారు, కొండ బత్తుల క్రాంతికుమార్ గారు,చేను నరేష్, చొప్పరి రాజేష్, తౌట%శీ% నిశాంత్, వరంగంటి రాజ్ కుమార్ వివిధ మోర్చాల నాయకులు, పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కాంగ్రెస్ నాయకులు గణపురం బచ్చిరెడ్డి.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపురం బచ్చిరెడ్డి పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు. పరిగి నియోజకవర్గలో ఉన్న నిరుద్యోగ యువతి,యువకులు రాజీవ్ యువ వికాస పథకం గ్రామీణ ప్రాంతాల యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయంగా ఏర్పాటు చేసిన యువ వికాసం పథకానికి అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ పథకానికి ముఖ్యగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్ ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 6 వేల కోట్లతో ఈ పథకాన్ని తీసుకురావడం హర్షణీయమని అన్నారు.నియోజకవర్గంలోని మండల యువతీ,యువకులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగ పరచుకోడానికి అందరూ దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు.

# ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలెం రాజు కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 2 /భద్రాద్రి కొత్తగూడెం



,సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ ఆర్ నందు కొత్తగూడెం ఏరియా జీఎం ఎం షాలేం రాజు ని కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహారావు మరియు కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘ సభ్యులు అందరూ 2025 ఏప్రిల్ 1 మంగళవారం ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు గాను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో మన ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉద్యోగస్తులు అధికారులు మరియు యూనియన్ ప్రతినిధులు ఎవరికి వారు వారి వారి కేటాయించిన పనులలో రక్షణతో నిర్వర్తించి మన ఏరియాను నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోగలిగామని అన్నారు.ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరాలలో కూడా నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో పూర్తి చేయాలని సంస్థ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించి కృషిచేయాలని, సింగరేణి సంస్థను కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు, అధికారులకు మరియు యూనియన్ ప్రతినిధులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సీఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు తో పాటు వైస్ ప్రెసిడెంట్ రమేష్, అజ్మీర శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు మరియు కొత్తగూడెం ఏరియా సీఎంఓఏఐ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు , మొగులయి అరాచకాల్ని ఎదురించిన అభినవ శివాజి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా గౌడ యువజన సంఘము ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించండం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్ గౌడ సంఘము అధ్యక్షుడు చింతకింది అంజయ్య గౌడ్,గౌడ సంఘము నాయకులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ ,మొగుదల రమేష్ గౌడ్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,బొడిగే బాలకృష్ణ,దిండు భాస్కర్ గౌడ్,సందగళ్ల సతీష్,ఉడుగు రమేష్,తొర్పునురి రవి, చెరుకు లింగస్వామి,ఉష్కాగుల నాగరాజు గౌడ్,శేఖర్ ,చేవగొని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీళ్ల కోసం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన మహిళలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో త్రాగునీరు సమస్య మీద చౌటుప్పల మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. చౌటుప్పల మున్సిపాలిటీ 20 వార్డులలో మంచినీటి సమస్య చాలా విపరీతంగా ఉన్నది.ఈ విషయము మున్సిపల్ కార్యాలయంలో గతంలో విన్నవించడం జరిగినది. అయినా కానీ ఇంతవరకు సమస్యను పరిష్కరించకపోవడంతో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ మరొక్కసారి పెద్ద ఎత్తున అన్ని వార్డులలోని 500 మంది మహిళలతో చౌటుప్పల మున్సిపాలిటీ ఆవరణ లో గల గాంధీ పార్క్ నుండి బస్టాండ్ మీదుగా చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం ముట్టడించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం బార్ షాపుల మీద ఉన్న ధ్యాస ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడంలో లేదు. భారతీయ జనతా పార్టీ డిమాండ్ ఏమనగా ఇది ఏప్రిల్ ఆరంభం మాత్రమే మండు వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రజలకు త్రాగునీరు సమస్య లేకుండా చేయాలని ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీరు 20 వార్డులకు సరఫరా చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.కావున సంబంధిత మున్సిపల్ అధికారులు ఈ యొక్క సమస్యను త్వరగా పరిష్కరించి ప్రజలకు మంచినీటిని అందించాలని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ విన్నవించుకోవడం జరిగింది. త్రాగునీరు సమస్య తీర్చని యెడల భారతీయ జనతా పార్టీ అన్ని వార్డులలోని మహిళలతో కలెక్టర్ కార్యాలయం నీ ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే అయినటువంటి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పదవుల కోసమే త పిస్తున్నారు తప్ప పని చేయడం లేదు అని దుయ్యబట్టారు.నాకు హెూంశాఖ పదవి వస్తే తప్ప నేను మునుగోడు ప్రజలను కలుసుకోలేను అన్న ధ్యాసలో రాజగోపాల్ రెడ్డి ఉన్నారు ఎందుకంటే ఎలక్షన్ వచ్చినప్పుడు తప్ప ప్రజా సమస్యల మీద రాజగోపాల్ రెడ్డి ఏప్పుడు దృష్టి సారించలేదు అందువలన పోలీసులు ఉంటే తప్ప నేను మునుగోడు అసెంబ్లీలో తిరగలేను అని మంత్రి పదవి కోసం పాకులాడుతున్నారు అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ శ్రీ దూడల భిక్షం గౌడ్, మాట్లాడుతూ మహిళలకు భారతీయ జనతా పార్టీ సముచిత స్థానం కల్పించిందని చౌటుప్పల్ పట్టణంలో ఒక మహిళను బిజెపి పార్టీ అధ్యక్షురాలుని చేసి గౌరవించిందని కొనియాడారు. అందుకే ఈ మహిళలు కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య మాట్లాడుతూ స్థానిక సమస్యల మీద ధ్యాస పెట్టకుండా ఎమ్మెల్యే తన పదవి వ్యామోహం కోసం పాకులాడుతున్నారు అని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులకు చౌటుప్పల్ ప్రజలకు వాటర్ సమస్య లేకుండా చేయాలి. తప్ప బెల్టు షాపులకు ఇచ్చిన ప్రియార్టి మంచినీటి మీద ఇయ్యాలని స్థానిక ఎమ్మెల్యే కి సూచనలు చేయడం జరిగింది. స్థానిక అధికారులు కల్పించుకొని మంచినీటి సమస్య లేకుండా చేయాలి. ఈ యొక్క కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు , కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఆలే చిరంజీవి, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ శ్రీమతి రామనగోని దీపిక, పాలకూర్ల జంగయ్య గౌడ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, కాసుల వెంకటేశం, రాధారపు సత్తయ్య, కడవేరు పాండు, చిలువేరు దుర్గయ్య, కట్ట కృష్ణ,గోషిక పురుషోత్తం, తడక సురేఖ, గోశిక నీరజ, ఉడుగు విజయలక్ష్మి, ముత్యాల పుష్ప, వనం ధనంజయ, కడారి ఐలయ్య యాదవ్, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, అమృతం దశరథ, బడుగు కృష్ణ,ఉబ్బు ఆంజనేయులు , బుడ్డ సురేష్ ,పాలెం అశోక్, కంచర్ల సరిత,వనం జయశ్రీ, గుజ్జుల సునీత, ఎడ్ల నిర్మల, ఊదరి శారద, భత్తిని విజయలక్ష్మి , బొడ్డు రేణుక, దిండు భాస్కర్, పబ్బు వంశీ, ఉప్మాగుల నాగరాజు, ఊదరి రంగయ్య, శ్రీధర్,ఒరగంటి భాను, వంగాల రామాకాంత్, బూత్ అధ్యక్షులు ఇటుకల దామోదర్ రెడ్డి, బాతరాజు ప్రవీణ్, చేకూరి సాయి, చెరుకు శివ,గోశిక భావన రుషి, బొడ్డు మల్లేశం బొల్లమోని శ్రీశైలం గట్టు మొగలయ్య, కానుగు శేఖర్, కానుగు కొండల్, కడారి ఝాన్సీ, దాసర్ల సత్తమ్మ, ఎర్రగొని ఐలమ్మ, తీగలి నరసమ్మ, ఎర్రగోని పద్మ, వెంకటమ్మ, పెంటమ్మ, కాసోజు సుగుణమ్మ, నవ్య, మాధగోని జయమ్మ ,జ్యోతి, సత్తమ్మ కంచర్ల శ్రీలత, అండాలు, సత్య ,ప్రసన్న ,మహేశ్వరి, ఉమా ,అశ్విని స్వాతి ,లత, నస్రిన్, యామిని, భాగ్యమ్మ ,రమ, దేవి ,జ్యోతి ,సరిత, రామాంజమ్మ ,మమత, సంపూర్ణ ,పద్మ ,శ్రీలత, శివాని, శిరీష ,లక్ష్మి, ఝాన్సీ, సుమతి, విజయలక్ష్మి, రాధా, వెన్నెల, శశి ,సుగుణమ్మ, జయ, మరియు వివిధ వార్డులలోని మహిళా మణులు సోదరులు మిత్రులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని నిలుపుదల చేయాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400 ఎకరాల భూములను ప్రవేట్ కంపెనీలకు అమ్మే నిర్ణయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని దుమ్ముగూడెం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాలు చేస్తున్న దీక్షకు మద్దతు తెలుపుతూ, హెచ్ సి యు భూముల పరిరక్షణ కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘం నాయకులపై ప్రభుత్వం చేస్తున్న దాడులను ఖండిస్తూ బుధవారం దుమ్ముగూడెం మండలంలోని సిపిఎం పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ 1970లో సెంట్రల్ యూనివర్సిటీకి 2300 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం కేటాయించిందని, గత ముఖ్యమంత్రులు చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 400 ఎకరాలు, వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 400 ఎకరాలు అమ్మడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంకా మిగిలింది 1500 ఎకరాలు ఉన్నాయని మళ్లీ 400 ఎకరాలను ఐ ఎం జి భారత్ అనే సంస్థకు 400 ఎకరాలు కేటాయించాడు ఆ సమస్త ప్రాజెక్టు ఏర్పాటు లేటుతో రద్దు చేయడం వేరే సంస్థకు ఇవ్వడంలో వివాదం చివరికి కోర్టుకు చేరి చాలా రోజులు మూలంగా 2024లో క్లియర్ అయ్యింది ఈ ప్రభుత్వానికి కూడా దానిమీద మళ్లీ కన్ను పడింది . అప్పులు ఉన్నాయని అభివృద్ధి పేరు చెప్పి కార్పొరేట్లకు అమ్మ చూస్తున్నారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. హెచ్ సి యు భూములు అమ్మితే ఊరుకునేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రిని హెచ్చరించారు. హెచ్ సి యు లో 72 రకాల చెట్లు ఉన్నాయని అదేవిధంగా 223 రకాల వివిధ పక్షులు జంతువులు ఆ ప్రాంతంలో ఉన్నాయని అట్లాంటి భూమిని అమ్మితే ఊరుకోమని అన్నారు, ఆ భూములు యూనివర్సిటీ డెవలప్మెంట్ కోసం అక్కడి విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉపయోగించాలి తప్ప ఇంకా వేరే ఎవరికీ ఇవ్వడానికి లేదు అని అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ అక్కడ జంతువులు కానీ పక్షులు కానీ లేవు గుంట నక్కలు ఉన్నాయని అన్న మాటలను వెనక్కి తీసుకోవాలని, ఆ గుంట నక్కల అమ్మడానికి చూస్తున్నది మీరే అని ఈ సందర్భంగా విమర్శించారు. ఆ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా కూడ అభివృద్ధి చేసే అవకాశం ఉందని, అలాంటి యూనివర్సిటీ భూములు జోలికి రావద్దని ఇప్పుడు 400 ఎకరాలు అమ్మితే ఇంకా మిగిలేది 1100 ఎకరాలు మాత్రమేనని మళ్లీ ఏ ప్రభుత్వం వచ్చినా మళ్ళీ ఇట్లాంటి ప్రయత్నాలు చేస్తుందని ఈ భూములు కాపాడే విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఏకం కావలసినటువంటి అవసరం ఉందని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, మండల సభ్యులు మర్మం సమ్మక్క,సరియం ప్రసాద్, ప్రసాద్ ,కొర్స నాగరాజు, కల్లూరి వీరభద్ర, కల్లూరి శ్రీను, శ్రీరాములు, లక్ష్మి, విష్ణు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# జూనియర్ సివిల్ జడ్జి ని కలిసిన నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

నర్సంపేట కోర్టు లో నూతనంగా బార్ అసోసియేషన్ 2025 – 26 కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా సీనియర్ న్యాయవాదుల జూనియర్ సివిల్ జడ్జి కి కార్యవర్గాన్ని పరిచయం చేసారు. జడ్జి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బార్ నూతన కార్యవర్గం చేత కోర్ట్ ఆవరణ లో వణ ప్రేమీ మొక్కలు నాటించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడిదెల సంజయ్ కుమార్,సీనియర్ న్యాయవాదులు పింగిలి మాధవ రావు,అంబటి శ్రీనివాస్,తోగరు నరసింహారెడ్డి,కొమ్ము రమేష్ యాదవ్,పుట్టపాక రవి,ఆర్ లక్ష్మీ నారాయణ,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోటూరి రవి,కోశాధికారి దాస్యం రంగనాథ స్వామి,%జుజ% మెంబెర్స్ బొడ్డుపెల్లి అజయ్,మంకాలి ప్రభాకర్,నారగోని రమేష్,సిలువరు కిరణ్ కుమార్,ఠాకూర్ సునీత,అంబటి రాజ్ కుమార్,పొనుగోటి అజయ్,బొట్ల పవన్,నాగుల రమేష్,కందకట్ల వీరేశ్,భూక్య సురేష్ తదిరులు ఉన్నారు.

# పేద ప్రజలకు సన్న బియ్యం పథకం వరం కాంగ్రెస్ పార్టీ మాడుగుల మహిళ అధ్యక్షురాలు విజయ రెడ్డి

ప్రజా గొంతుక/కల్వకుర్తి



ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సన్నబియ్యం పంపిణీని నల్లవారి పల్లి గ్రామపంచాయతీలో గ్రామ ప్రజల సమక్షంలో మాడుగుల మహిళా అధ్యక్షురాలు విజయ రెడ్డి చేతులమీదుగా అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం పేదలకు వరం” అని అభివర్ణించారు. గ్రామ ప్రజలు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సన్నబియ్యం పంపిణీని అందించినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో నల్లవారి పల్లి గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ గుత్తి కృష్ణయ్య, రేషన్ డీలర్ గజ్జ కృష్ణయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ మార్పాకుల వెంకటేష్ మరియు ఇటికాల వెంకటరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మార్పాకుల వెంకట్ నారి ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ. మల్లేష్, గోరిగ మల్లయ్య, బొడ్డుపల్లి బలరాం, కుమ్మరి పాండయ్య, బాలగోని మల్లేష్, బాలగోని జంగయ్య, కానుగుల శ్రీను, మంగ మల్లేష్, నారోజు యాదయ్య, విజేందర్, సిద్ధగోని వెంకటయ్య, తుమ్మేటి వీరారెడ్డి, గౌని వెంకటయ్య, కామల్ల చెన్నయ్య, మార్పాకుల శ్రీశైలం తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా భాద్యతలు చేపట్టిన డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 2 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సింగరేణి కాలరీస్ ఆర్జి-1 ఏరియా హాస్పిటల్ నందు ఏసిఎంఓ గా పనిచేస్తూ ఇటీవల సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా నియామకమైన డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ , కొత్తగూడెం లోని సింగరేణి కాలరీస్ ప్రధాన ఆసుపత్రి నందు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఛాంబర్ నందు చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భముగా ఏసిఎంఓ ఎం.ఉష, డివై.సిఎంఓ జి.సునీల, డాక్టర్లు, సిఎంఓఏఐ ప్రతినిధులు, అధికారులు మరియు మెయిన్ హాస్పిటల్ సిబ్బంది, యూనియన్ నాయకులు డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలెం రాజు కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 2 /భద్రాద్రి కొత్తగూడెం



,సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ ఆర్ నందు కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలేం రాజు ని కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహారావు మరియు కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘ సభ్యులు అందరూ 2025 ఏప్రిల్ 1 మంగళవారం ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు గాను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో మన ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉద్యోగస్తులు అధికారులు మరియు యూనియన్ ప్రతినిధులు ఎవరికి వారు వారి వారి కేటాయించిన పనులలో రక్షణతో నిర్వర్తించి మన ఏరియాను నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోగలిగామని అన్నారు.ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరాలలో కూడా నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో పూర్తి చేయాలని సంస్థ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించి కృషిచేయాలని, సింగరేణి సంస్థను కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు, అధికారులకు మరియు యూనియన్ ప్రతినిధులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సీఎంఓఎఐ ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు తో పాటు వైస్ ప్రెసిడెంట్ రమేష్, అజ్మీర శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు మరియు కొత్తగూడెం ఏరియా సీఎంఓఎఐ సభ్యులు పాల్గొన్నారు.

# అడవులను పరిరక్షించడం మన బాధ్యత ఎమ్మెల్యే జారె


ప్రజా గొంతుక ఏప్రిల్ 2 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో గత సంవత్సరం 2024 జనవరి 29 తారీఖున మద్దుకూరు గ్రామ సమీపంలో ఆ గ్రామానికి చెందిన నల్లమోతు రామారావు గారిని చంద్రుగొండకు చెందిన కంచర్ల తిరుపతి గారిని ఎలుగుబంటి దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయినందున ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తరపున నష్టపరిహారంగా నల్లమోతు రామారావు గారికి 75,985 రూపాయలు కంచర్ల తిరుపతి గారికి 10,000 విలువైన చెక్కులను బుధవారం నాడు అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతులమీదుగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ.అడవులను పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని ఈ వేసవికాలంలో అడవులలో నీరు దొరక్క అడవి జంతువులు వన్యప్రాణులు గ్రామ పరిసరాలలో ఉండే చెరువులు కుంటల వద్దకు వస్తుంటాయని మనం జాగ్రత్త వహిస్తూ అడవి జంతువులకు ఏ విధమైన హాని చేయకూడదని సూచించారు.అడవి జంతువులను వేటాడితే కఠినమైన శిక్షలు పడే అవకాశాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని సూచించారు.అలాగే అడవి జంతువుల వేట కోసం విద్యుత్తును అమర్చితే అనుకోని ప్రమాదాలు సంభవిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని సూచించారు.ఎట్టి పరిస్థితులలో అడవి జంతువులను వేటాడ వద్దని అడవులకు నిప్పు పెట్టడం వలన ఎన్నో చిన్న చిన్న నిరాశ్రయం కోల్పోతాయని మానవతా దృక్పథంతో ఆలోచించి అడవులను పరిరక్షించే బాధ్యత అందరి పైన ఉందని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిహెచ్ ఎల్లయ్య,సెక్షన్ ఆఫీసర్ ఎస్ ఎల్ అమరేందర్ సింగ్,బీట్ ఆఫీసర్స్ బి భాస్కర్,ఎం రామకృష్ణ,బి స్వాతి ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ తో పేద ప్రజల్లో ఆనందం

కెటి అన్నారం, కుప్పి రెడ్డి గూడెం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 2)సూర్యాపేట:



సన్న బియ్యం పంపిణీ తో పేద ప్రజల్లో ఆనందం వెల్లి విరుస్తుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు.సూర్యా పేట మున్సిపాలిటీ పరిధిలోని కుప్పిరెడ్డి గూడెం, కెటి అన్నారం గ్రామ ప్రభుత్వ పౌరసరఫరాల చౌక ధరల దుకాణాల వద్ద తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని 10 వ వార్డు వార్డ్ ఇంచార్జ్ చింత వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించి మాట్లాడారు. సన్న బియ్యం కేవలం సంపన్నులే తినకుండా పేదవారు కూడా తినాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి, ఉత్తంకుమార్ రెడ్డి, ఇతర మంత్రులు ఉగాది పర్వదినం రోజున హుజూర్ నగర్ లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం హర్షణీయమని అన్నారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసేలా చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నాలుగు లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు యాడ్ చేయకుండా, సన్న బియ్యం ఇయ్యకుండా, కొత్త రేషన్ కార్డుల కార్యక్రమాన్ని చేపట్టకుండా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిందని దుయ్యబట్టారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, తానం శ్రీనివాస్ రెడ్డి, చింతమల్ల రమేష్, 10వ వార్డు ఇంఛార్జీ చింత వెంకన్న, కాంగ్రెస్ నాయకులు దండ సైదిరెడ్డి, వెంకట్ శేఖర్ రెడ్డి, ఎం సురేష్ రెడ్డి, కనుక వెంకన్న,ఆదిమల్ల కృష్ణ, వెంకట్ వెంకట్ రెడ్డి, కట్ట నరేష్, కట్ట సురేష్, చెరుకు గోపి, కనుక నవీన్, చెరుకు నగేష్, కనుకు వీరయ్య, బోళ్ల శేఖర్ రెడ్డి, సామకిరణ్, పోతిరెడ్డి నాగరాజు, డీలర్ బొల్లెదు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీ చాటుకున్న మధిర ఆర్టీసీ కండక్టర్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

పల్లెవెలుగు బస్సు విజయవాడ నుండి మధిర వస్తుండగా ఒక ప్రయాణికుడు పేరు అల్లూరి వెంకట కృష్ణ రావు వయస్సు 33 సంవత్సరాలు ఎర్రుపాలెం నుండి మధిర కు ప్రయాణం చేస్తూ తన యొక్క పర్సు ను బస్సులో మర్చిపోయినారు.బస్సు బస్టాండ్ కి వచ్చిన తర్వాత పర్సు బస్సు లో పడి ఉండడం గమనించిన కండక్టర్ %జు%. రాధిక పర్సు చూడగా అందులో రు 10500 ఉనట్లు గమనించి ప్రయాణికుడి కి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి డిపో అధికారుల సమక్షంలో లో ప్రయాణికుడుకి ఆ పర్స్ అందజేయడం జరిగింది. పోయిన పర్సు ను అందజేసినందుకు కండక్టర్ కి మరియు గౌరవ డిపో మేనేజర్




# సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాలను విరమించుకోవాలి

ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలి
సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్
ప్రజా గొంతుక ఏప్రిల్ 2 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి:హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెట్టె ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రహదారిపై నిరసన కార్యక్రమం తెలియజేసినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను కార్పొరేట్ దారులకు అప్పజెప్పే ప్రయత్నం వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు.సెంట్రల్ యూనివర్సిటీ అప్పటి భారత ప్రభుత్వం యూనివర్సిటీ అభివృద్ధికి కేటాయించిందని ఈ భూములకు ఎంతో ప్రత్యేకత ఉందని ఈ భూములను యూనివర్సిటీ అభివృద్ధికే ఉపయోగించాలని డిమాండ్ చేశారు.యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెడితే భూముల్లో ఉన్న పెద్ద పెద్ద వృక్షలు,జంతువులు,పక్షులు విలవిల్లాడుతున్నాయని అన్నారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం అధికమించి నిరసన తెలియజేస్తూన్న విద్యార్థులను పోలిస్ లు జుట్టు పట్టుకుని ఈడ్చుకుంటూ అత్యంత కర్కశంగా ఉద్యమకారులపై దాడులు చేస్తూ పోలీసులు వ్యవహరించారని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు.విద్యార్థి ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నిమ్మల మధు,వర్షా శ్రీరాములు,సోయం కృష్ణ,గడ్డం వెంకటేశ్వర్లు,బైటి పొట్టి,ముదిగొండ రమాదేవి,సంధ్య,బిబినేని చిన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ హర్షణీయం.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకం.

పేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు.దేశ చరిత్రలోనే పేదలకు ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. నిరుపేదల సంక్షేమం,అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని అన్నారు.రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించి ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలని లక్ష్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తే ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుటుంబంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ద్వారా 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో పరిగి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషితో అటు సంక్షేమం ఇటు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.వందల కోట్ల నిధులతో ఇప్పటికి గ్రామాలలో సీసీ రోడ్లు,మండలాలకు డబుల్ బీటి రోడ్లు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. గ్రామాల అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులుగా కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాల చూస్తున్నామని తెలిపారు.కాబట్టి రేవంత్ మంత్రి వర్గంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి చోటు కలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ నుంచి కోరినారు.

# కాంట్రాక్టర్లకు అన్యాయం జరిగింది నల్గొండ జిల్లాలో అన్ని ఇంజనీరింగ్

ప్రజా గొంతుక ఏప్రిల్ 2 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

డిపార్ట్మెంట్లలో ఆర్ అండ్ బి నీటిపారుదల శాఖ ఎస్ఎల్బీసీ పంచాయితీ రాజ్ ఆర్డబ్ల్యూఎస్ సోషల్ వెల్ఫేర్ ట్రైబల్ వెల్ఫేర్ మున్సిపాలిటీలో మన ఊరు మనబడి ఇంకా అన్ని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లలో చిన్నచిన్న కాంట్రాక్టర్లు మధ్యతరగతి కాంట్రాక్టర్లు కాంట్రాక్టు పనులనే నమ్ముకొని వీటి మీద ఆధారపడి లక్షలు మిత్రులకు తెచ్చి జీవనం సాగిస్తున్నారు ఇలాంటి కాంట్రాక్టర్లకు మార్చి 31 నిరాశ పరిచింది గతంలో ఉన్న ప్రభుత్వాలు మార్చి 31 బడ్జెట్లో వెంటనే కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేసేది ఇప్పుడు ఈ ప్రభుత్వం ఇంతవరకు ఒక్క పైసా కూడా కాంట్రాక్టర్లకు ఇవ్వలేదు ఇటు మిట్టి కట్టలేక తెలంగాణ రాష్ట్రంలో చాలామంది చిన్న కాంట్రాక్టర్లు మానసికంగా ఒత్తిడికి గురై చాలామంది చనిపోయారు అయినా ప్రభుత్వానికి కనికరం లేదు ప్రస్తుతం ఒక్కళ్ళ నల్లగొండ జిల్లాలోని సుమారు 100 పైన కాంట్రాక్టర్లు ఉన్నారు ఇందులో 85% చిన్నచిన్న కాంట్రాక్టర్లు ఒక్కొక్కరికి 40 లక్షలు 60 లక్షలు పైన రావాల్సి ఉన్నాయి 15 నెలల అవుతుంది బిల్లు రాక ఎన్నో సందర్భాలలో హైదరాబాద్ పోయి చీఫ్ ఇంజనీర్ కలిసి నా బాధ సాధకాలు విన్నపించాం చూద్దాం చేద్దాం అన్నారే తప్ప మమ్మల్ని ఎవరు పట్టించుకోలేదు మా మీద కనికరం కూడా చూపించలేదు కాంట్రాక్టర్లు మేము చేసిన పనులు ప్రజలకు ప్రజల సౌకర్యార్థం చేసిన పనులు నా పేరు ఇరగ దిండ్ల కృష్ణ నేను 22 23లో ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్లో 10 లక్షల పనులు చేసిన ఇంతవరకు ఒక్క పైసలు మన ఊరు మనబడి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో 8 లక్షల పనులు చేసి నా ఒక్క పైసలు రాలే ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ పోలీస్ కార్పొరేషన్ హైదరాబాద్ బషీర్బాగ్ పోలీస్ స్టేషన్ 15 లక్షల రూపాయల వరకు రిపేర్ చేసినా 16 నెలల దాటింది ఒక్క పైసలు చాలా చిన్న కాంట్రాక్టర్ ని ఐదు రూపాయలకు మిర్చి పనులు చేసిన పబ్లిక్ సౌకర్యార్థం కోసం ఆరు నెలలు పైన అన్ని ఆఫీసులు జరిగి నా పరిస్థితి బాగాలేదు కొంచెం పేమెంట్ ఇప్పి ఏర్పాటు చేయండి అని ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోని మానవుడే లేవు నాలాంటి చిన్న వడ్డెర కులానికి సంబంధించిన కాంట్రాక్టర్ ని నా జీవన ఆధారం 2017 2025 ఇప్పటివరకు నా వృత్తి కాంట్రాక్టు పనులు తప్ప వేరే ఆధారం ఏమీ లేదు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి మా యొక్క బిల్లులు కాంట్రాక్టర్లు అందరికీ రేపటి లోపల మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను విజ్ఞప్తి చేస్తున్నాను ఇలాగనే జరుగుతే తెలంగాణ మొత్తం పనుంది చేసి బిల్లులు రాని కాంట్రాక్టర్లు నాతోటి వాళ్లు నల్లగొండ జిల్లాలోని సుమారు 80 మంది ఉన్నారు తెలంగాణ రాష్ట్రంలో బిల్లు రానివారు వేళల్లో ఉన్నారు వీళ్లంతా చాలా చిన్న కాంట్రాక్టర్లు ఇలా పరిస్థితి ఇలా విధులు రాక సంవత్సరాలు గడుస్తున్న పరిస్థితి ఎంత దయనీయంగా ఉన్నదో ప్రభుత్వం అర్థం చేసుకోండి వెంటనే మా యొక్క బిల్లు మంజూరు చేయకపోతే ఈ మధ్యలో పదో తారీకు లోపల అందరం కలిసి మా బిల్లులు చెల్లించే అంతవరకు హైదరాబాదులోనే అసెంబ్లీ ముందు ఆహార దీక్ష చేస్తాం ఇట్లు ఇరగ దిండ్ల కృష్ణ సివిల్ కాంట్రాక్టర్ దేవరకొండ




GOVERNMENT OF TELANGANA
PANCHAYAT RAJ REGION NALGONDA
IDENTITY CARD

Name of the Contractor & Firm with Address

Sri Erugadindla Krishna,S/o Ramulu President of M/s WLCCS Ltd Deverkonda R/o H.No 11-109, Ganesh Nagar Deverakonda Nalgonda dist - Telanganan 508248

Specification: Class-III- Civil


Registration: 05/2023-24 Valid upto 24.09.2028

Proceedings No D2/882/SE PR-NLG/511/04/Registration Class – III/ Eurgadindla Krishna President of M/s WLCCS Ltd Deverkonda/2023-24 Dt : 25.09.2023

Specimen Signature & Name of the Contractor/authorized Signatory

Superintending Engineer P.R. Region, Nalgonda.

Superintending Engineer PR Region Nalgonda






# రోడ్డు విస్తరణ పనుల్లో రైతులను వేధిస్తే సహించం

సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు....
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

బోనకల్ మండలంలో రోడ్డు విస్తరణ పనుల్లో రైతులను వేధిస్తే సహించబోమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధికారులను కాంట్రాక్టర్లను హెచ్చరించారు. బోనకల్ మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ కలకోట నుండి మోటమర్రి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రైతులను సంప్రదించకుండా రైతుల భూముల్లోకి పరిధి మించి మట్టి తోలుతున్నారని, ఏంటని ప్రశ్నించిన రైతులను అడ్డగోలుగా ఆమర్యాదగా లారీ డ్రైవర్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రావినూతల నుంచి పొద్దుటూరు వరకు ఇదే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఈ విషయమై అధికారులు కాంట్రాక్టులు దృష్టి సారించి అసలు పరిష్కరించాలని కోరారు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటర్నేషనల్ స్కూల్ కు నిర్మించే రోడ్డు పనులు నాసిరకంగా చేస్తున్నారని అధికారులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఏఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో లింగం ధనలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

రేషన్ డీలర్ల వద్ద మహిళల సందడి సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలకు మేలు
పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది ప్రజా గొంతుక న్యూస్, కేశంపేట:




కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ బియ్యం మాఫియా పూర్తిగా అదుపులోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండెల రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం కేశంపేట మండలం, లింగం ధన గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.సన్న బియ్యం - దొడ్డు బియ్యం తేడా,తెలుసుకోవాలి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజలు సన్న బియ్యం మరియు దొడ్డు బియ్యం మధ్య తేడాను గమనించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని" స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలుగా అనేక పేద ప్రజలకు రేషన్ కార్డులు లేకపోవడం వల్ల నాణ్యమైన బియ్యం అందలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క పేద కుటుంబానికి రేషన్ ద్వారా సన్న బియ్యం అందేలా చర్యలు తీసుకుందని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది" అని అన్నారు. రైతు భరోసా, రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలతో పాటు, సన్న బియ్యం పంపిణీ పథకం పేద ప్రజలకు మరింత ఆనందాన్నిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సింగల్ పిన్డో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బలరాం, కోల. గుమ్మడయ్య, మాజీ వార్డ్, మెంబర్ నాగిల్ల పురుషోత్తం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆహార భద్రకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది:మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు

ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఏప్రిల్ /2



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పథకాన్నీ ప్రారంభించిన లిధన్నసరి సింగిల్ విండో బ్యాంక్ వైస్ చైర్మన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు అంనతరం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ:- భారతదేశంలో ఇటువంటి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు ఉగాది నాడు హుజూర్ నగర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి గారు మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి గారు ప్రారంబించారని అన్నారు..శ్రీమంతులే కాదు పేదలు కూడా సన్న బియ్యం తినాలన్నది ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష.. బియ్యం పంపిణీలో ఇలాంటి ఒక అవకతవకలు జరగకుండా ప్రతిఒక్క లబ్ధిదారునికి చేరాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంతి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ కు ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,మర్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ అయబ్ ఖాన్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, బానోత్ బలు,తరాల సుధాకర్,రషీద్ ఖాన్, ఎండీ నవాజ్ అహ్మద్,వెలిశాల కమల్, ఎలేందర్,తోట సుధాకర్,గొట్టం రమేష్,బానోత్ నరేష్,పిల్లి రమేష్,తోట అఖిల్,పోలేపాక శంకర్, హరి కృష్ణ,ఎండీ సమీర్, తదితరులు పాల్గొన్నారు...

# పద్మశాలి సంఘం సభ్యులు సభ్యత్వ నమోదు చేసుకోవాలి


పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు కందగట్ల ప్రకాష్
ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 2 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల హరికృష్ణ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శాయంపేట మండలం పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు కంధగట్ల ప్రకాశం గారు హాజరై ప్రారంభించారు ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క పద్మశాలి సభ్యులు విధిగా సంఘం సభ్యత్వం తీసుకొని పద్మశాలి ఐక్యతను చాటుతూ పద్మశాలి అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కందగట్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శి కందగట్ల ప్రవీణ్ కుమార్ ,మండల కమిటీ సభ్యుడు కుసుమ రమేష్ మరియు సభ్యులు గుర్రం రమేష్ గారు, బంక జోగయ్య , కందగట్ల రాజేష్ ,కొండ బత్తుల సాంబయ్య ,శంకరయ్య ,నవీన్ చంద్రప్రకాష్ ,బూర జనార్ధన్, బంక ప్రసాద్, శ్రీధర్,సాంబయ్య,రామలింగం వెంకటయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు






మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో ఎర్రుపాలెం మండలం రామాపురం గ్రామం తాతయ్య అమ్మమ్మ రహిమతుల్లా బీజాన్ బి మనవడు నాగుల్ మీరా అల్లాబీ కుమారుడు చిన్న కుమారుడు అష్రఫ్ అన్నయ్య అర్షద్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికీ కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన నాగుల్ మీరా గారికి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు హర్షద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోకార్ నాగుల్ మీరా ఫ్యామిలీ,, తమ్ముడు వెంకటేష్ ఫ్యామిలీ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు... ధనికులు ఏ విధంగా అయితే సన్నబియ్యం తింటారో నిరుపేద కుటుంబాలు అదే సన్న బియ్యం అందించాలన్న దృఢ సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం చారిత్రాత్మక నిర్ణయం అని జువ్వాడి కృష్ణారావు కొనియాడారు. పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొంతం రాజం ,గ్రామ శాఖ అధ్యక్షుడు మద్రిపల్లి జనార్ధన్ ఉపాధ్యక్షుడు దుంపల అశోక్, మ్యాకల శ్రీనివాస్ ,నేమిళ్ళ రామ్మోహన్ రెడ్డి ,తోకల అక్షయ్ ,నరాల రాజశేఖర్, దొమ్మాటి తిరుపతి గౌడ్ ,ఏద్దండి మోహన్ రెడ్డి, షేక్ సాదిక్ ఎండి అతిక్, డీలర్ అంజయ్య , మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.



రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకమును కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఈరోజు బుధవారం 02.-04- 2025 నాడు ప్రజా పంపిణీ దుకాణం 14 కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా పంపిణీ దుకాణం సందర్శించి సన్న బియ్యం పథకము ప్రారంభించారు మరియు బియ్యం యొక్క తూకమును నాణ్యతను పరిశీలించారు మరియు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడగా వారు సన్నబియ్యము పంపిణీ గురించి తమ సంతృప్తిని తెలియజేశారు మరియు జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రజా పంపిణీ దుకాణాలలో అధికారులతో అనగా ఆర్డీవోలు జిల్లా పౌరసరఫరాల అధికారి. సహాయ పౌర సరఫరాల అధికారి తహసిల్దార్లు డిప్ టీ తహసిల్దారులు డిటిసిఎస్ మరియు ఆర్ఐలతో తనిఖీలు చేయించారు అందులో భాగంగా లబ్ధిదారులు వారి యొక్క కుటుంబ సభ్యులు అందరూ కడుపునిండా తింటున్నామని వారి యొక్క సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల





మున్సిపల్ ప్రత్యేక అధికారి బి. ఎస్ లత అదనపు కలెక్టర్ జగిత్యాల మరియు మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోనీ కిరాణా షాపులు, బేకరీలు మరియు ఇతర దుకాణాలలో అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 11,000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు. దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని తెలిపారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యూ ఎం-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, వార్డ్ ఆఫీసర్ జగదీష్,అనిల్, హేమంత్ మున్సిపల్ సిబ్బంది మరియు జవాన్లు పాల్గొన్నారు.

# రాజోలి మండల కేంద్రములో

## త్రాగు నీరు చలి వేంద్రం ప్రారంభించిన...

వ్యవ సాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్,

గద్వాల జిల్లా ప్రతినిధి 2 ఏప్రిల్ (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఈ రాజోలి మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ ఖాజా మొయినుద్దీన్ , పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య ,గ్రామ పెద్దలు దస్తగిరి , ఆసిన్ , గంగి రెడ్డి , వెంకటేష్ , సుధీర్ లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీసన్నబియ్యంపంపిణీ

ప్రజా గొంతుక ఎలిగేడు ప్రతినిధి



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు బుధవారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం అందేలా చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణు ఆర్డీవో గంగయ్య డిఎస్ఓ రాజేందర్ తాసిల్దార్ ఎంపీ బసీరుద్దీన్ వీడియో భాస్కరరావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామ రాజేశ్వర్ రెడ్డి , సంతోష్ రావు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, గౌడ్ పరశురాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి చతుర్థి వార్షికోత్సవం

బిజెపి రాష్ట్ర నాయకుడు బుక్క వేణుగోపాల్ స్వామి మాల స్వీకారం

వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక గణపతి పూజ, హోమం, అభిషేకం

భక్తుల సమక్షంలో అన్నప్రసాద కార్యక్రమం వైభవంగా

ప్రజా గొంతుక /శంషాబాద్: శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి చతుర్థి వార్షికోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, హోమం, అన్నప్రసాద కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ స్వామివారి మాల స్వీకరించి, వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి పూజ, అభిషేకం, హోమం లో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడింది, ఇందులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :




వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంను ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంజలీ స్కూల్ ఎదురుగా నిర్మల హాస్పిటల్ సమీపంలో సట్టు లక్ష్మీ జ్ఞాపకార్థం నేచర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సట్టు నాగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలన్నారు. నేచర్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. అనంతరం నేచర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సట్టు నాగయ్య మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా వేసవిలో చలివేంద్రంను ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలమల్ల హసేన్, ఆవుల అంజయ్య, మీర్ అక్బర్, మామిడి శోభన్ గౌడ్, ఫణి నాయుడు,మట్టిపల్లి సైదులు, వీరయ్య, మహేశ్వరి,చరణ్, మహేష్,జీవన్ ప్రసాద్,హరి ప్రసాద్, దయారత్నం, దేవయ్య, పురుషోత్తం, సైదమ్మ, పద్మ, శంకర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు మరియు ప్రాపర్టీ టాక్స్‌పై 5 రాయితీ

హాలియా మున్సిపాలిటి కమిషనర్- ఎం రామ దుర్గారెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకిర్: హాలియా :ఏప్రిల్:02

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) రాయితీ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించినట్లు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పొడిగింపు ద్వారా, గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్లాట్ల రిజిస్ట్రేషన్‌ను ప్రోత్సహించేందుకు అవకాశం కల్పించబడింది. అలాగే, ఎల్ఆర్ఎస్ ఫీజును 25% రాయితీతో మార్చి 31 వరకు చెల్లించేందుకు గడువు ఇచ్చిన ప్రభుత్వం, ఈ గడువును ఇప్పుడు ఏప్రిల్ 30 వరకు పొడిగించింది. ఈ సందర్భంలో, హాలియా మున్సిపాలిటీ ప్రజలను ఉత్సాహపర్చేందుకు, 2025-2026 సంవత్సరానికి సంబంధించిన ప్రాపర్టీ టాక్స్ చెల్లించడానికి ప్రోత్సాహంగా, ప్రస్తుత సంవత్సరానికి 5% రాయితీని మంజూరు చేస్తున్నట్లు వెల్లడిస్తోంది. అందువల్ల, హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రతి పౌరుని, ప్రాపర్టీ టాక్స్ చెల్లించి, 5% రాయితీ లభించాలనే ఉద్దేశంతో ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మున్సిపాలిటీ అధికారుల అభ్యర్థన. ప్రతీ పౌరుడు, ఎల్ఆర్ఎస్ రాయితీని కలిగి ఉన్నప్పుడు, అతని/ఆమె ప్రాపర్టీ టాక్స్‌ను చెల్లించటం ద్వారా 5% రాయితీ పొందవచ్చు. ఈ అవకాశాన్ని తీసుకుని, ప్రజలు తక్షణమే తమ టాక్స్‌ను చెల్లించాలని మరియు ఈ రాయితీని పొందాలని మున్సిపాలిటీ అధికారులు సూచిస్తున్నారు.



# ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం.

ఘనంగా లింగంపల్లి లోహిత్ జన్మదిన వేడుకలు...

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర సేవాసమితి ఆధ్వర్యంలో సేవాసమితి కోశాధికారి లింగంపల్లి అప్పారావు మనవడు లింగంపల్లి లోహిత్ జన్మదిన వేడుకలను మధిర పట్టణంలోని ఆదరణ సేవ ఫౌండేషన్ లోని అనాథలకు అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టి అజయ్ కుమార్ మాట్లాడుతూ మిత్రుడు లింగంపల్లి అప్పారావు ఎప్పుడు ఉత్సాహంగా హుషారుగా కార్యక్రమంలో పాల్గొంటారని అదేవిధంగా ఆయన మనవడు కూడా ఆయన బాటలో నడిచి తాతకు మంచి పేరు ప్రత్యేకలు తీసుకురావాలని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మదిర సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం చేయడం అభినందించారు. మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, సామినేని రామనాథం, బాణాల శంకరచారి, చెడే రామ కోటేశ్వరరావు,చల్లా సత్యనారాయణ, చలవాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్, పబ్బతి జగదీష్ ఆర్టిఏ ఏజెంట్, దాచేపల్లి రాము ఒట్టే సైదులు, (ఇన్ స్టైల్) యలమద్ది రాము, ఎస్కె ఖాదర్ వేముల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన

జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,

గద్వాల జిల్లా ప్రతినిధి 2ఏప్రిల్ (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా గద్వాల మండలంలోని నల్లదేవుని గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, పురోగతిని జిల్లా అదనపు కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్మాణపు పనులన్నింటినీ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణ నాణ్యతపై రాజీపడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేపడుతున్న పనులపై సంబంధిత అధికారులకు తగు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, నిర్మాణంలో ఉన్న గృహాలకు సంబంధించి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తయిన పనులకు అవసరమైన లక్ష రూపాయలను వెంటనే అందజేసేందుకు నిధులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమా దేవి, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా పంపిణీ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం చిన్న కోర్పోల్ గ్రామంలో షాప్ నెంబర్ 6 డీలర్ రమాదేవి రేషన్ షాప్ ద్వారా ప్రజలకు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ ఈ రోజు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , మరియు తాసిల్దార్ రాజ్ కుమార్, ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన పేద మధ్యతరగతి ప్రజలకు రెండు పూటలా భోజనం పెట్టాలనే ఆలోచనతో దేశంలో ఏ రాష్ట్రం ప్రవేశపెట్టని ఈ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక గొప్ప ఆలోచనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని నిరంతరం ప్రజలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు పేద ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వ మని ప్రజలు ప్రభుత్వాన్ని అశ్వరాదించాలని కోరారు ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ , తాసిల్దార్ రాజకుమార్ , ఎంపీడీవో , నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్ , చిన్నకోర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్ , గంగాపూర్ చంద్రమౌళి, బత్తిని ఎల్లయ్య, ఆత్మకూర్ శ్రీనివాస్, పులి రాజు, పులి రంజిత్, గంగపురి రాము, కును సోతు శ్రీనివాస్ , భూక్య హరిలాల్, బొడ్డుపల్లి యాకయ్య, కొయ్యడ ఐలయ్య, గుగులోతు శ్రీనివాస్, అన్నే బోయిన రాజు, ఆత్మకూరు సారంగపాణి, జంపాల వెంకన్న, బానోతు మోహన్ ,మరియు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు పాల్గొన్నారు

# కొండారెడ్డిపల్లి లో కిరాణా షాప్ లోఅగ్నిప్రమాదం

బాధితునికి ఆర్యవైశ్య సంఘం మద్దతు ప్రజా గొంతుక/



కేశంపేట్ మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో కోక్కల చంద్రశేఖర్ కు చెందిన కిరాణా షాప్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాదాపు ఒక లక్ష రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్టు బాధితుడు వెల్లడించారు. ఈ ఘటనపై స్పందించిన రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ సభ్యులు బాధితుడిని పరామర్శించి, ఆయనకు ధైర్యం చెప్పారు. సంఘం తరపున తగిన సహాయం అందజేస్తామని తెలిపారు. పరామర్శించిన సభ్యులు. గందె సురేష్ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు,ఎల్కుర్తి నారాయణ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు,గంప శ్రీనివాస్ కేశంపేట్ మండల అధ్యక్షుడు,ఉప్పల దయానంద్ కొత్తూరు మండల అధ్యక్షుడు,మలిపెద్ది శ్రీనివాస్, గంప లక్ష్మయ్య, జగన్, రాములు,మాజీ మండల అధ్యక్షులు,సహాయం అందించదలచిన వారు: ఆర్యవైశ్య మిత్రులు లేదా ఇతర దాతలు 9848205515 నెంబర్‌కు ఫోన్ పే, ద్వారా సహాయం పంపి, స్క్రీన్‌షాట్ షేర్ చేయవచ్చు.

# ఆన లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు ..విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ

పెద్దపెల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకల్ల వీరేశ






ఆన లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ, ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని తెలిపారు. ఏప్రిల్ నెలలో పెద్దపల్లి, కొత్తగూడెం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థుల హాజరు నమోదు చేసే లో సాఫ్ట్వేర్ క్షేత్ర స్థాయిలో పంపాలని, వీటి ద్వారా విద్యార్థులు హాజరు నమోదు చేస్తూ బిల్లుల తయారీ చర్యలు చేపడుతామని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా పెద్దపెల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని తెలిపారు. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు .పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లా లోని పాఠశాలలకు లాగిన్ ఐడి లు తయారు చేసి అందిస్తే ప్రతి రోజూ హాజరు వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..ఎమ్మెల్యేవిజయరమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

– కోనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన– టోకేన్ పద్దతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని రావాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం






యాసంగి మార్కెటింగ్ సీజన్ లో పెద్దపల్లి జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కోనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని నిర్వాహకులు గుర్తించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. గత ఖరీఫ్ సీజన్ లో పెద్దపల్లి జిల్లాలో విజయవంతంగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు .గత సీజన్ లో ధాన్యం రవాణా అంశంలో ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు వస్తే వాటిని పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి , సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడే ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు. జిల్లాలో వరి పంట కోతల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకుని వచ్చే షెడ్యూల్ పకడ్బందీగా తయారు చేయాలని, కొనుగోలు లో ఎక్కడ ఒత్తిడి లేకుండా క్రమ పద్ధతిలో ధాన్యం తీసుకుని వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గతం కంటే ఈసారి అధికంగా ధాన్యం దిగుబడి వస్తుందని, 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉందని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చిన 24 గంటలలో ధాన్యం తరలింపు జరిగేలా అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా వచ్చే అవకాశం ఉందనే అంచనా తో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా సన్న రకం ధాన్యం ధ్రువీకరణ చేసి కొనుగోలు కేంద్రం మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా సరిహద్దుల్లో అవసరమైన చెక్ పోస్టుల ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుంచి మనకు సన్న రకం వడ్లు రాకుండా చూడాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు , మొదలగు వసతులు కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి పంట కాపాడేందుకు వీలుగా టార్పాలిన కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ముందు వచ్చిన రైతులకు ముందుగానే కాంటా పెట్టాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఎక్కడ కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని అన్నారు. ప్రభుత్వం నుంచి రైస్ మిల్లులకు ఎటువంటి పెండింగ్ అంశాలు లేకుండా సాధించే దిశగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఐకేపి కేంద్రాల్లో ఎక్కడా కోతలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల లోగా డబ్బులు పడాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాలిందిని , డి.సి.ఓ. శ్రీ మాల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చివరి ఆయకట్టు సాగు నీరు చేరేలా చర్యలు– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

చివరి ఆయకట్టు వరకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కమాన్ పూర్, పెద్దపల్లి ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలం రంగాపూర్ 43.5 కిమీ వద్ద ఎస్సారెస్పీ డీ 83 కాలువ ను , కమాన్ పూర్ మండలం గుండారం వద్ద ఆర్.ఎస్.బీ కెనాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎస్సారెస్పీ నుంచి విడుదలయ్యే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన సాగునీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. చివరి విడత నీటి విడుదల జరుగుతున్నందున ఎక్కడ పోలాలు ఎండిపోకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. కాల్వలో సిల్ట్ తొలగింపు, చిన్న చిన్న మరమ్మత్తులకు ప్రతిపాదనలు అందిస్తే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు .ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎస్. ఈ. సత్య రాజ్ చంద్ర, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కే .శ్రీనివాస్,ఈ.ఈ . మంథని బలరామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సమాజ శ్రేయస్సు కొరకు మల్కాపురంలో చండీయాగం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామం కెసిఆర్ కాలనీలో బుధవారం రోజున ఘనంగా చండీయాగం చేశారు కాలనీలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సమాజ శ్రేయస్సు కొరకు వర్షాలు కురవాలని ఖాళీ ప్రజలందరూ కలిసి చండీయాగం తదుపరి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కెసిఆర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ కార్యదర్శి దర్శన్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి మల్కాపురం మాజీ సర్పంచ్ వెల్వర్తి యాదగిరి ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ ఢిల్లీ మాధవరెడ్డి చిన్నం బాలరాజ్ దేవరపెల్లి గోవర్ధన్ రెడ్డి బొమ్మిరెడ్డి వెంకట రెడ్డి అల్మాస్పేట కృష్ణ కాలనీ ప్రజలు మల్కాపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో 'బీసీ పోరు గర్జన' - సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, నేతల పాల్గొనుట

ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులతో కలిసి 'బీసీ పోరు గర్జన' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.హలో బీసీ... చలో ఢిల్లీ! బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్నవారు పొన్నం ప్రభాకర్ మంత్రి,కొండ సురేఖ మంత్రిఅంజన్ కుమార్ యాదవ్ (టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్,అనిల్ కుమార్ యాదవ్ (రాజ్యసభ సభ్యుడు,మెట్టు సాయి కుమార్ (ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలుఅంబేద్కర్ విగ్రహానికి నివాళి,ధర్నా కార్యక్రమానికి ముందు, తెలంగాణ భవన్ ప్రాంగణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు నివాళులర్పించారు.




## మెదక్ జిల్లా ఇంచార్జ్ సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎగ్జిటివ్ మీటింగ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 2)

మెదక్ జిల్లా ఇంచార్జ్ సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా అధ్యక్షులు పరుశురాం గౌడ్ నాయకత్వ%శీ%, జిల్లా వైస్ ప్రసిడెంట్ ప్రేమ్ రాథోడ్, అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు భరత్ గౌడ్, ఉపాధ్యక్షులు శ్రావణ్ గౌడ్ మెదక్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మీటింగ్ జరిగింది రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు మెదక్ నియోజకవర్గ వివిధ మండలాలకు చెందిన యూత్ అధ్యక్షులు ప్రతి ఒక్క మీటింగ్కు హాజరై పార్టీ కార్యచరణ పై మాట్లాడుతూ ప్రతి ఒక్క మండల అధ్యక్షులు తప్పనిసరిగా పార్టీసమావేశంలో వచ్చి పార్టీ యొక్క పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు త్వరలోనే వివిధ కమిటీలు వేయడం జరుగుతుందని మెదక్ జిల్లా ఇన్చార్జ్ సంతోష్ గౌడ్ తెలిపారు పాపన్నపేట్ మండల యూత్ అధ్యక్షుడు కుమ్మరి విటల్ ఉపాధ్యక్షుడు దుర్గేష్ నాగరాజు సాయిలు ఇస్సాక్ జక్కిరియా రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# మియాపూర్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి.....నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గాంధీ, గౌడ సంఘ సభ్యులు

**శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాగొంతుక):**



బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ %శ% రోడ్డు వద్ద గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ , కార్పొరేటర్లు, ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, గౌడ సోదరులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అసమానం. మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి ,బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి రాజకీయ , సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండ ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానం అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు.సామాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటనే కాదు ఏకంగా గోల్కొండ కోటనే కొల్లగొట్టిన సర్వాయి పాపన్న జీవితం అందరికి ఆదర్శమని , భారత దేశాన్ని పాలించే మొఘల్ చక్రవర్తులు పాపన్న పై దాడి చేస్తే సమాన్యుల్లో స్ఫూర్తిని నింపి మొఘల్ సైన్యాన్ని ఓడించడే తప్ప పాపన్న ఎక్కడ లొంగలేదు అని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.సమాజంలో జరిగే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 %-%12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం.పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో మొఘల్ పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.ఒక సామాన్య వ్యక్తి శతృదుర్భేద్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం. సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారు. 1700 - 1705 మధ్యకాలంలో ఖిలాషాపురంలో మరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి. భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. జానపద కళాకారులు తరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద, భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించబడ్డాయి. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు. పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు. అతని రాజ్యంలో సామజిక న్యాయం పాటించేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది అని %భూాజ% చైర్మన్ గాంధీ గారు అన్నారు.శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్, కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్, ఏకాంత్ గౌడ్, లింగం గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్, పవన్ గౌడ్, సాయికుమార్ గౌడ్, జగన్ గౌడ్, గణేష్ గౌడ్ మరియు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,చాంద్ పాషా, జహీర్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ విజయదుర్గా భవాని అమ్మవారి వార్షిక బోనాల మహోత్సవం



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 02 (ప్రజాగొంతుక): శేరిలింగంపల్లి డివిజన్, ఆదర్శ్ నగర్ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గా భవాని అమ్మవారి వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందన్నారు, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో గుణశేఖర్ ,సురేష్, సత్య కుమార్, అశోక్, మురళి, బాలకృష్ణ, రజినీకాంత్ ,శ్యామ్, రాజు, ఆనంద్, శివకుమార్ , మంజునాథ్, నరేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళి... - జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి ఘన నివాళులు అర్పించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి జ్యోతి పాల్గొని ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ బీసి అభివృద్ధి అధికారి , జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఎం.అంజయ్య గౌడ, గౌడ సంఘ ప్రతినిధులు బాలసాని వెంకటేశం గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ విజయదుర్గా భవాని అమ్మవారి వార్షిక బోనాల మహోత్సవం



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 02 (ప్రజాగొంతుక): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ విజయదుర్గా భవాని అమ్మవారి వార్షిక బోనాల మహోత్సవం కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్ , గణేష్ ముదిరాజ్ లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, పద్మారావు, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, అశోక్, సత్తి కుమార్, శ్రీనివాస్, గోపాల్, కర్ణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
గురువారం 03 ఏప్రిల్ 2025

# కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర సర్కార్, బీసీ సంఘాల పోరుబాట శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాగొంతుక):



జంతర్ మంతర్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో, టీపిసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో "పోరు గర్జన"మహాధర్నా. రాగం నాగేందర్ యాదవ్ ఆదేశాల మేరకు పాల్గొన్న శేరిలింగంపల్లి డివిజన్ నాయకులు, కార్యకర్తలు.తెలంగాణ శేరిలింగంపల్లి మరియు తదితర జిల్లాల నుండి ఢిల్లీకి ప్రత్యేక రైల్లో తరలిన వచ్చిన 1500 మంది ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు.బీసీ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించి...9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను ఇటీవల అసెంబ్లీ, కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించాయని. వీటిని పార్లిమెంట్ లో ఆమోదించి, తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర సర్కార్ తో పాటు బీసీ సంఘాల నేతలు డిమాండ్ చేస్తూ ఈ "పోరు గర్జన" మహా ధర్నా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే చీఫ్ విప్ బీర్ల ఐలయ్య, సీనియర్ కాంగ్రెస్ లీడర్ మాజీ ఎంపి హన్మంత్ రావు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్, ప్రొఫెసర్ కోదండరామ్, టీపిసీసీ జనరల్ సెక్రటరీ యాదావ మహాసభ జనరల్ సెక్రటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాస్, ప్రముఖ సినీ నటుడు సుమన్, కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, ప్రవీణ్, సీనియర్ నాయకులు కాంగ్రెస్ శేరిలింగంపల్లి కన్స్టిట్యూన్సీ జనరల్ సెక్రటరీ యాదా గౌడ్, రవి యాదవ్, గోపాల్ యాదవ్, గౌతమ్, సుశాంత్, రాజు తదితర జిల్లాల బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనాన్ని కష్టమర్లకు అందించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

– ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



క్యాంటీన్ కు వచ్చే కష్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈశ్వర ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద వివిధ యూనిట్ల స్థాపనకు సహకారం అందిస్తుందని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్లో క్యాంటిన్ నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించామని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లో క్యాంటీన్ కి వచ్చే ప్రభుత్వ అధికారులు సిబ్బంది, ఇతర కష్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. క్యాంటీన్ నిర్వహణలో రుచికరమైన భోజనం అందించడంతో పాటు క్వాలిటీ మైంటైన్ చేయడం, పరిసరాలలో శుభ్రంగా ఉంచడం చాలా కీలకమని కలెక్టర్ తెలిపారు. మహిళలు వ్యాపార దృక్పథంతో క్యాంటీన్ నడుపుతూ మంచి లాభాల సంపాదించాలని, అదే సమయంలో నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ఏ. ఓ . శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగాపడిపూజకార్యక్రమం

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప చౌటుప్పల్ మండలం పీపుల్ పహాడ్ గ్రామంలో శ్రీ రంగనాథ స్వామి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 14-4-2025 రోజున అయ్యప్ప పుట్టినరోజు సందర్భంగా పడిపూజ కార్యక్రమం జరుపబడుతున్నదని శ్రీ రంగనాథ స్వామి అయ్యప్ప సేవాసమితి ప్రతినిధులు నల్లంకి శేఖర్ గౌడ్ గురు స్వామి తెలియజేశారు కావున ఇట్టి కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృప మరియు ఆశీర్వాదం పొందవలసిందిగా కోరారు ఇట్టి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న భక్తులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమానికి సహకారం చేసేవారు చేయవచ్చునని వారు తెలిపారు భక్తుల సహాయ సహకారాలతో పడిపూజ కార్యక్రమం జరుపబడుతుంది పడిపూజ కార్యక్రమానికి భక్తులు సహకరించవలసిందిగా కోరారు

# రేషన్ కార్డున్న ప్రతిఒక్కరికి సన్నబియ్యం అందజేత

– పేదోళ్ళు సన్నబియ్యం తినాలనే లక్ష్యం కాంగ్రెస్ పార్టీది– నియోజక వర్గంలో నేటికి వెయ్యికోట్ల రూపాయలతో అభివృద్ధి

– మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిది ఏప్రిల్ 2)





రేషన్ కార్డున్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్ధేశ్యం అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని పోస్టాఫీస్ సమీపంలోని రేషన్ దుకాణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉగాది కానుకగా సన్నబియ్యం పథకాన్ని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా జాయింట్ కలెక్టర్ నగేశ్, ఆర్డీఓ రమాదేవి, మెదక్ ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, ఆర్.ఐ. లక్ష్మణ్ లు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదోళ్ళు సన్నబియ్యం తినాలనే ముఖ్య లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వంది అని ఆయ గుర్తుచేశారు. అంతే కాకుండా పేదలకు రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం ఇస్తామని అన్ని ప్రధాన పార్టీలు ఎన్నో ఏళ్లుగా చెబుతూనే వచ్చాయని ఆయన అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి అని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుండి క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి 24 లక్షల టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేసిందని ఆయన గుర్తుచేశారు. వాటిని మిల్లింగ్ చేయించి, వచ్చిన బియ్యాన్ని రేషన్ లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా సంవత్సర కాలంలోనే మెదక్ నియోజక వర్గంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, తాజా మాజీ కౌన్సిలర్ లు దాయర రాజలింగం, లక్ష్మినారాయణ గౌడ్, రాగి అశోక్, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, గోదల సాయి, దుర్గప్రసాద్, సమీ, బొద్దుల క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు లల్లూ, గూడూరి శంకర్, దేవులా, గాడి రమేశ్, నాగరాజు, బట్టి సాయి, అశోక్, ఎం.డి. సూఫి, ముజాంబిల్, మైసన్, అబ్బు, సాదిక్, కొండ శ్రీను, ప్రవీణ్, సుభాష్ చంద్రబోస్, చింతల శ్రీనివాస్, శివరామక్రిష్ణ, గంట రాజు లతో పాటు తదితరులు పాల్గోన్నారు.



# బిఆర్ఎస్ లోనే కొనసాగుతాం..


బాసు హనుమంతు నాయకత్వంలో పనిచేస్తాం..కేటీదోడ్డి మాజీ ఎంపీపీ మనోరమ్మ

మేము బిఆర్ఎస్ లోనే కొనసాగుతామంటు కేటీ దొడ్డి మాజీ ఎంపీపీ మనోరమ్మతో పాటుచక్రధార్ రావు ఒక ప్రకటనలో తెలిపారు..గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్,బాసు నాయకత్వంలో మేము పనిచేసి గద్వాలలో మరోసారి గులాబీ జండా ఎగిరేవిధంగా కృషి చేస్తామని వారు వెల్లడించారు..ఈ కార్యక్రమంలో గట్టు మాజీ జడ్పీటీసి శ్యామల, బిఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు,మోనేష్ మారోజు,ఎస్ రాము,వెంకటేష్ నాయుడు,శేఖర్ నాయుడు,రాజు నాయుడు,మునీమౌర్యా,శ్రీ రాములు

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన సిపి అంబర్ కిషోర్ ఝా

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:
ఇరుకుల్ల వీరేశం



రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సీపీ ఎస్ఐ, రమేష్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో ఉన్న మావోయిస్టు ప్రభావిత గ్రామాలు, వారి కదలికలు, అజ్ఞాతం లో ఉన్న వారి వివరాలు, ఈ ప్రాంతం లో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, సమస్యత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత ఎస్ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# చేనేత కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.

## తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ,కామర్తపు మురళి.

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లాబచ్చనపెట మండలంలోని పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు,గుర్రపు బాలరాజు అధ్యక్షతన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని,33 కోట్ల రుణమాఫీ,జియో ట్యాగ్ ఉన్న మగ్గానికి 24వేల రూపాయలు ఇన్సెంటివ్ రూపంలో అందిస్తుందని అన్నారు,గతంలో 57 సంవత్సరాల వరకే చేనేత కార్మికులకు జీవిత భీమా ఉండేదని, ప్రస్తుతం చేనేత వృత్తి లో కొనసాగుతున్న 90 సంవత్సరాల కార్మికులకు కూడా జీవిత భీమా కల్పిస్తుందని కార్మికుల అభ్యర్థన మేరకు సహాయకులకు తిఫ్ట్ ఫండ్ పెంచే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నదని తెలిపారు.త్వరలోనే యారల్ డిపో పోచంపల్లి లో కాని,జనగామలో కానీ ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు,ఈ సందర్భంగా బచ్చన్నపేట మండలంకు వచ్చిన రాష్ట్ర అధ్యక్షునికి పద్మశాలి సంఘం నేతలు గుర్రపు బాలరాజు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు,ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం నాయకులు మచ్చ నరేందర్, మంగళంపెల్లి కృష్ణమూర్తి, బేతి కృష్ణమూర్తి,గణపురం నగేష్, కుడికాల లక్ష్మణ్,రాపెల్లి వెంకటేష్, మామిడాల పాండు, తద్కపల్లి విటోభా, కొండా హరికృష్ణ,వల్లాల శ్రీనివాస్, గణపురం వెంకటేష్, పాము రమేష్, వేముల రాములు, గోలి శ్రీహరి, గోలి నర్సింహులు, వేముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ, వర్ధంతి.



(ప్రజా గొంతుక న్యూస్ మర్రిగూడ ప్రతినిధి పోలే మల్లయ్య): బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు మొగులై అరాచకాల్ని ఎదిరించిన అభినవ శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ,వర్ధంతి సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా చండూరు మండలంలోసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన సర్దార్ సర్వాయి పాపన్న సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసినారు. భారత రాజ్యాంగంలో చెప్పినట్లుగా సమానత్వం కై సర్వాయి పాపన్న కళ్ళు కల్లు గీసేకత్తిని పక్కనపెట్టి ఖడ్గం చేత పట్టి మొగలు సైన్యంపై తిరగబడి విజయం సాధించారని తెలిపారు.భారత రాజ్యాంగంలో అంబేద్కర్ చెప్పిన అన్ని రంగాలలో సమానత్వం కోసం పాటుపడాలని, జెర్రిపోతుల ధనంజయ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మోగుదాల వెంకటేశం, అంజయ్య, నరసింహ, సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటయ్య, యాదయ్య, ప్రవీను తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణి ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ




శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 02 (ప్రజాగొంతుక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మున్సిపల్ కల్యాణ మండపంలో పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని గౌరవ రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ %వీదీజ% చైర్మన్ జేరిపేటి జైపాల్ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ ,నార్నె శ్రీనివాసరావు %ణూూ% శ్రీనివాస్ %ూూూ% పుల్లయ్య, %ణవీ% గోపి కృష్ణ లతో ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు.ఈ సందర్భంగా %ూూజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారు తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయం తో ప్రతి "పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగినది అని,నిరుపేదల కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం అని, ఆకలితో అలంటించే పేదవాడికి సన్న బియ్యం అందించడం ద్వారా ఎంతో పుణ్యం కలుగుతుంది అని, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందచేయడం జరుగుతుంది అని. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని ,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగినది అని %ూూజ% చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్ జన్మదిన వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్,(ఏప్రిల్ 2)సూర్యాపేట: కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు 35వ వార్డు మాజీ కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్ జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వార్డు ప్రజల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలని భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్ లు బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్ గౌడ్, సుంకరి రమేష్, 35వ వార్డు అధ్యక్షుడు మహమ్మద్ ముజీబ్, ఇరుగు కృష్ణ, ఏడుకొండలు ఈదుల సురేష్, అనుదీప్, పాషా, ఉమేర్, ఉపేందర్, కమల్, విల్సన్, గుణగంటి నాగరాజు, వెంకన్న, రఫీ, సిసింద్రీ, సందీప్, చెర్రీ, తదితరులు పాల్గొన్నారు.

# 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంరామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ గారు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఓ శ్రీనివాస్ , ఆర్ ఐ శ్రీనివాస్, సూపరిండెంట్ లు సందీప్ ,మనోజ్ కుమార్ ,సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు అత్యవసర చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం క్లిష్టమైన పరిస్థితిలో ఉన్న ఒక మహిళకు అత్యవసర చికిత్స అందించి మహిళ ప్రాణాలు కాపాడారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూలపల్లి మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన ఓ మహిళ కడుపునొప్పితో బాధపడుతూ స్థానిక పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ హాస్పటల్ లో చికిత్స నిమిత్తం బుధవారం సాయంత్రం(ఈరోజు) వెళ్ళారని. సకాలంలో స్పందించి వైద్య బృందం మెరుగైన చికిత్స అందించి, అత్యవసరమైన శాస్త్ర చికిత్స నిర్వహించి,మహిళకు అవసరమైన రక్తాన్ని కూడా సకాలంలో సమకూర్చి చికిత్స అందించి మహిళ ప్రాణాలు కాపాడారని ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సకాలంలో వైద్య సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. శాస్త్ర చికిత్సలో పాల్గొన్న వైద్య బృందం బృందం డాక్టర్ స్రవంతి, డాక్టర్ స్వాతి, డాక్టర్ భవాని, మరియు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. అవసరమైన రోగులు ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం సరఫరా..





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం బుధవారం పెద్దపల్లి పట్టణంలోని గ్యాస్ గోదాం వద్ద గల సుభాష్ నగర్ లో ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో పేద ప్రజల ఆకలి గోస తీర్చేందుకు దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని చౌక ధరల దుకాణం వద్ద గ్రామ ప్రజలకు పంపిణీ చేసి తదుపరి రైతన్నల కోరిక మేరకు నిట్టూరు గ్రామంలో ఇంట్రెస్ట్ ఫండ్ ద్వారా రూ. 20 లక్షల రూపాయలతో ఊర చెరువు గట్టుపై కల్వర్టు నిర్మాణాన్ని శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని పెద్దపల్లి నియోజకవర్గంలో చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్ ,ఎమ్మార్వో రాజయ్య, సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప,పట్టణ మాజీ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, తూముల సుభాష్, భూతగడ్డ సంపత్, అమరేష్, రవి,రమేష్, ఎనగందుల ప్రదీప్,నారాయణ, ఏడేళ్ల శంకర్,అమీరేష్, శ్రీకాంత్, అస్లాం, కలవేన మహేందర్, గిరినేని సంపత్ రావు,అరుకల రమేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, జగదీష్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.